## వీవీ ప్యాట్‌ల వివరాల స్కానింగ్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రాజర్షిషా

**మెదక్అర్బన్, మార్చి25 ప్రభాతవార్త:** వీవీ ప్యాట్‌ల వివరాల స్కానింగ్‌ను పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాజర్షిషా ఎన్నికల విభాగం అధికారులను ఆదేశించారు. శనివారం ఔరంగాబాద్‌లోని నూతన కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఈవీఎం గోదామును సందర్శించి ఇటీవల ఈసీఐఎల్ నుండి కొత్తగా వచ్చిన బ్యాలట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వీవీ ప్యాట్‌ల స్కానింగ్, యూజర్ యాక్సెప్టెన్స్ టెస్ట్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈసీఐఎల్ నుండి వచ్చిన ఆరుగులు ఇంజనీర్ల బృందం వీవీ ప్యాట్ల పనితీరును పరిశీలిస్తూ వాటి స్కానింగ్, యూజర్ యాక్సెప్టెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ గమనిస్తూ ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో సాయిరాం, తహశీల్దార్ శ్రీనివాస్, ఎన్నికల పర్యవేక్షకులు శ్రీనివాస్, ఎపిక్ ఉప తహశీల్దార్లు నవీన్, సింధూజ తదితరులు ఉన్నారు.




## కలెక్టరేట్ ఆవరణలో బీజేపీ దీక్ష

**మెదక్ అర్బన్, మార్చి25 ప్రభాత వార్త:** మెదక్ కలెక్టరేట్ ఆవరణలో శనివారం టీఎస్‌పీఎస్సీ ప్రశ్నా పత్రాల లీకేజీ వ్యవహారంపై జిల్లా బీజేపీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ ప్రశ్నా పత్రాల లీకేజీ తప్పిదం రాష్ట్ర ప్రభుత్వానిదే అని అన్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వానికి నిరుద్యోగులు బుద్ధి చెబుతారన్నారు. బీజేపీ నాయకులు నల్లాల విజయ్, బక్కవారి శివ, నాయిని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు


ఫైరింగ్ ప్రాక్టీస్ చేస్తున్న పోలీసు అధికారులు

## పోలీసు అధికారులకు వెపన్స్‌తో ఫైరింగ్ ప్రాక్టీసు

**నంగునూర్, మార్చి 25, ప్రభాతవార్త :** సీపీ శ్వేత ఆదేశాల మేరకు శనివారం శిక్షణలో భాగంగా మండల పరిధిలోని రాజగోపాల్‌పేట పోలీసు స్టేషన్ పరిధిలో ఫైరింగ్ ప్రాక్టీస్ రేంజ్‌లో పోలీసు అధికారులకు 9 ఎంఎం పిస్టల్, ఏకే 47, వెపన్స్‌తో ఫైరింగ్ చేశారు. అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్, ఏఆర్ అడిషనల్ డీసీపీలు రామచంద్రరావు, సుభాష్‌చంద్రబోస్, ఏసీపీలు దేవరెడ్డి, సతీష్, రమేష్, ఎస్‌బి ఏసీపీ రవీందర్‌రాజు, జిల్లాలో ఉన్న సీఐలు, ఎస్ఐలు ఫైరింగ్ ప్రాక్టీసులో పాల్గొన్నారు. ఏఎస్ఐలు 9 ఎంఎం పిస్టల్, కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు 303 వెపన్‌తో ఫైర్ చేయడం జరిగింది. అధికారులు, సిబ్బంది యొక్క ఫైరింగ్ తీరును పోలీసు అధికారులు మహేందర్, రామచంద్రరావులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫైరింగ్ శిక్షణతో పోలీసులు అత్మవిశ్వాసంతో విధులు నిర్వర్తించే అవకాశం ఉంటుందన్నారు. సమీపం నుంచి ప్రత్యర్థిని ఎదుర్కోవడం, ముష్కరులను నిరాయుధులను చేయడం వ్యూహంగా మారి తలపడడం, స్కిల్ డెవలఫ్‌మెంట్ తదితర అంశాలపై పోలీసులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు శ్రీధర్‌రెడ్డి, ధరణికుమార్, కార్తీక్, రంజిత్, రోహిత్, సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మైనింగ్ మాఫియా బాధుతులకు న్యాయం చేయాలి

### -అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు దుర్గా ప్రసాద్

**కంది, మార్చి 25, ప్రభాతవార్త:** మండలంలోని ఎర్దనూర్ గ్రామంలో నిరుపేదలకు కేటాయించిన భూములను బాధిత రైతులకు సమాచారం లేకుండా మైనింగ్ కంపెనీలకు కేటాయిం చడం పట్ల అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పంబల్ల దుర్గా ప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలోని సర్వే నంబర్ 231, 259లలో 2005 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాలకు చెందిన నిరుపేదలకు భూములు పంపిణీ చేశారన్నారు. నిరుపేద రైతులకు పంపిణీ చేసిన భూములను మైనింగ్ కంపెనీలకు కేటాయించడం ఏమిటని, బాధిత రైతులకు ఎలాంటి పరిహారం అందించకుండా మైనింగ్ కంపెనీలకు కేటాయించడం సరికాదని, బాధిత రైతులకు వెంటనే ప్రత్యామ్నాయం చూపాలని, లేకుంటా రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకోవాల్సి వస్తుందని దుర్గా ప్రసాద్ హెచ్చరించారు. దౌర్జన్యంగా మైనింగ్ పనులు చేస్తున్న కర్మాగారాలపై చర్యలు తీసుకోవాలని దుర్గా ప్రసాద్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే సామాజిక సేవా దృక్పథం అలవర్చుకోవాలి

### -ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి


కార్యక్రమంలో మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, మార్చి 25 (ప్రభాతవార్త):** పల్లె, పట్టణం తేడా లేకుండా సమాజంలో ఇప్పటికీ సామాజిక రుగ్మతలు ప్రజలను పట్టి పీడిస్తున్నాయని ఇది దేశ అభివృద్ధికి తీరని నష్టమని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో బూర్గుపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక శిబిరాన్ని స్థానిక సర్పంచ్ వంటేరు విజయేందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో నిరక్షరాస్యత, మూఢనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు ప్రజల సామాజిక చైతన్యానికి అడ్డుగోడలుగా నిలిచాయన్నారు. నేటి చైతన్యవంతమైన యువత, విద్యార్థులు అట్టి గోడలను కూల్చివేయాలని పేర్కొన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు గ్రామాల్లో ఇలాంటి శిబిరాలు నిర్వహించి ప్రజలను, యువతను చైతన్యపర్చాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే సామాజిక సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని, సమాజ సేవ కన్నా మరో గొప్ప సేవ ఏదీ లేదన్నారు. ఇలాంటి శిబిరాల నిర్వహణ వల్ల విద్యార్థులకు, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లకు గ్రామాల పట్ల, సమాజంలోని పరిస్థితుల పట్ల స్పష్టమైన అవగాహన కలుగుతుందన్నారు. తమ గ్రామంలో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం నిర్వహించడం పట్ల కళాశాల నిర్వాహకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి శిబిరాలతో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక పరిస్థితులు తెలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ విజయ చంద్రగౌడ్, జెడ్‌పిహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయురాలు కె.సునీత, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గణపతిరావు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ విజయ భాస్కర్‌రెడ్డి, డాక్టర్ రమేష్‌బాబు, వై.రామచంద్రం, తెలుగు అధ్యాపకులు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గుడి నిర్మాణానికి విరాళం అందించిన సర్పంచ్

**కొహెడ, మార్చి 25, ప్రభాతవార్త :** కూరెళ్లలో గౌడ సంఘం అధ్వర్యంలో నిర్మిస్తున్న రేణుకా ఎల్లమ్మ గుడి నిర్మాణానికి తన వంతు సహాయంగా సర్పంచ్ గాజుల రమేష్ రూ.10116 విరాళం అందజేశారు. గుడి నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

# రాహుల్ గాంధీపై అనర్హత వేటు

# ప్రజాస్వామ్యానికి చీకటి రోజు

- మోడీ ప్రభుత్వ నిరంకుశ విధానానికి నిదర్శనం
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు మామిళ్ల ఆంజనేయులు
- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మోదీ దిష్టిబొమ్మల దహనం


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు మామిళ్ల ఆంజనేయులు

**మెదక్ మున్సిపాలిటీ, మార్చి25 ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో ప్రశ్నించకుండా మోడీ ప్రభుత్వం రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం దుర్మార్గమైన చర్య అని, దేశ ప్రజల సంపద వేల కోటీ రూపాయలను దోచుకొని దేశం విడిచి పారిపోయిన నీరవ్ మోడీ, లలిత్ మోడీ, ఆదాని లాంటి 33 ఆర్థిక నేరగాళ్లను పట్టుకునే దమ్ము లేని మోడీ ప్రభుత్వం వారిపై విమర్శ చేసినందుకు, దేశ ప్రజల పక్షాన మాట్లాడినందుకు కక్ష గట్టి కోర్టులో కోసు వేసి అప్పీలు చేసుకునే అవకాశం ఉన్నా ఆదరాబాదరాగా అనర్హత వేటు వేయడం మోడీ ప్రభుత్వ అవినీతి విధానానికి నిదర్శనమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు మామిళ్ల ఆంజనేయులు అన్నారు. శనివారం మెదక్ పట్టణంలో వారు స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఈ దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన గాధీ కుటుంబం, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు దేశ సమగ్రత కోసం, దేశ ఐక్యత కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన గాంధీ కుటుంబం మోడీ లాంటి నిరంకుశ నాయకులను ఎంతో మందిని చూశారని, రాహుల్ గాంధీపై వేసిన వేటుకు భయపడే పరిస్థితి గాంధీ కుటుంబానికి రాదని, ప్రజల పక్షాన పని చేయడానికి, ప్రజాస్వామ్య విలువల కోసం గాంధీ కుటుంబం నిరంతరం పని చేస్తుందన్నారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రతి కార్యకర్త గాంధీ కుటుంబానికి అండదండగా ఉందని, దేశ వ్యాప్త ఉద్యమాలకు కాంగ్రెస్ పార్టీ సిద్దంగా ఉందని మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులుగౌడ్, హవేళిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు లక్కర్ శ్రీనివాస్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు సారా శ్యాంసుందర్, మైనార్టీ నియోజకవర్గ కన్వీనర్ ఇస్మాయిల్, ఎస్సీ సెల్ మెదక్ పట్టణ అధ్యక్షులు గడ్డం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుందని

**సిద్దిపేట రూరల్, మార్చి 25, ప్రభాతవార్త :** అధికారం ఉందనే అహంకారంతో ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుందని డిసిసి ఎస్సీ సెల్ చైర్మన్ బొమ్మల యాదగిరి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు)లు మండిపడ్డారు. జిల్లా కేంద్రంలోని పాత బస్టాండు సమీపంలో శనివారం నరేంద్రమోడీ రాహుల్‌గాంధీ పట్ల వ్యవహారిస్తున్న తీరును నిరసిస్తూ మోడీ ప్లెక్సీని దహనం చేశారు. మోడీని దొంగ అని వ్యా ఖ్యానించినందుకు రాహుల్ గాంధీని ఎంపి పదవి నుంచి సస్పెన్షన్ చేయడం సరికాదన్నారు. రాహుల్‌గాంధీ ఇటీవల చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రకు దేశ ప్రజల నుంచి వచ్చిన స్పందన చూసి ఓర్వలేకనే మోడీ ప్రభుత్వం ఇలా వ్యవహారిస్తుందన్నారు. బిజెపి నాయకులు రాహుల్‌గాంధీపై ఎన్ని అనుచిత వ్యాఖ్యలు చేసిన పట్టించుకోలేదని నాయ కుడు అంటే ప్రజలకు మేలు చేయాలి తప్ప కక్ష సాధింపు చర్యలకు పాల్పడొద్దన్నారు. రాబోయే రోజుల్లో దేశ ప్రజలు మోడీ చెంప చెల్లుమనిపిస్తారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తీరుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగడంతో పాటు దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కలిమొద్దీన్, సతీష్‌గౌడ్, మహేందర్, రాకేష్, ఖయాజుద్దీన్, యాదగిరి, అనిల్, మున్నా, సీతాబాలు, రఘుపతి, జితేందర్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

### ముమ్మాటికి కక్షపూరితమే

**చిన్నశంకరంపేట, మార్చి 25, ప్రభాతవార్త:** రాహుల్ గాంధీపై కక్షపూరితంగానే అనర్హత వేటు వేశారని మండల ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మిరెడ్డి, వైస్ ఎంపీపీ సత్యం గౌడ్‌లు ఆరోపించారు. రాహుల్ గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా శనివారం నాడు మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ చౌరస్తా వద్ద మెదక్-చేగుంట ప్రధాన రహదారిపై ప్రధాని మోది దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వ దోపిడిని, వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందుకే రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేశారన్నారు. దేశం కోసం, దేశ ప్రజల హక్కుల కోసం పోరాడుతున్న రాహుల్ గాంధి గొంతు నొక్కడానికే ఇలాంటి చర్యలు చేపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైస్ ఎంపీపీ సత్యం గౌడ్ మాట్లాడుతూ కేంద్రంలోని భాజాపా సర్కార్ ప్రజా సమస్యలపై పోరాటం చేసే వారి గొంతు నొక్కు తుందని, పార్లమెంటులో గళమెత్తే రాహుల్ గాంధీని లేకుండా చేయడానికే ఇలాంటి పనులు చేస్తున్నారని అన్నారు. ప్రతిపక్షాలను అణచివేస్తే ప్రజల్లో తెల్చుకుంటా మని స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వం అంబాని,ఆదానిలను కాపాడుకోవడానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధికి న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు ప్రసాద్ గౌడ్, శివకుమార్, మండల ఉపాధ్యక్షులు బందెల సాయిలు, మోహన్ నాయక్, మల్లేష్, రమేష్, రవిచంద్, నర్సింలు, రాంచందర్, సురేష్, గుండు శ్రీను, కిషన్, యాదగిరి, మణికంఠ, యాదగిరి, రాములు, శంకర్, నర్సింలు తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### రాబోయే రోజుల్లో ప్రజలు బిజెపికి తగిన బుద్ది చెబుతారు

**దుబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), మార్చి 25, ప్రభాతవాత్త:** కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా శనివారం దుబ్బాక నియోజకవర్గంలో దుబ్బాక పట్టణంలో బస్టాండ్ ఆవరణంలో కాంగ్రెస్ నాయకుడు సంజీవ్‌రెడ్డి, అలాగే అక్బర్‌పేటభూంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు పాతూరి వెంకటస్వామి గౌడ్, పోతారెడ్డిపేట గ్రామంలో ప్రధాన రహదారిపై కాంగ్రెస్ నాయకులు ఎలూరి కమలాకర్‌ల ఆధ్వర్యంలో వేరువేరుగా మోది దిష్టిబొమ్మను దగ్ధం చేసిన అనంతరం రోడ్డుపై కార్యకర్తలు బైటాయించి మోడి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ మాజీ జాతీయ అధ్యక్షుడు, ఎంపి రాహులు గాంధీని పార్లమెంట్ నుండి అనార్హత వేటుకు నిరసనంగా రాస్తారోకో నిర్వహించడం జరుగుతుందన్నారు. లోక్ సభలో అవినీతి అక్రమాలపై ప్రధానంగా ఆదాని వ్యవహారంలో 2014 ప్రపంచ సంపన్నుల జాబితాలో 602వ స్థానంలో ఉన్న ఆదాని ఒక్కసారిగా 2వ స్థానానికి ఎలా వచ్చాడు. మోడి అండదండలతోనే ఆదాని ఆస్తులు పెరుగుతున్నాయన్నారు. ఆదాని ఆస్తుల పెరగడానికి గల కారణాలపై జాయింట్ కమిటీని రాహులు గాంధీతో పాటుగా 16 పార్టీలు కేంద్రాన్ని కోరినప్పటికీ వెయ్యకపోగా దీనిని పార్లమెంట్‌లో రాహులు గాంధీ ప్రశ్నిస్తే రాహులు గాంధీపై పార్లమెంట్ సభ్యత్వం తొలగించడం అప్రజాస్వామ్యం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అది నుండి నేటి వరకు ప్రజల క్షేమం కోసం పనిచేస్తుందన్నారు. దేశ స్వతంత్ర్య ఉద్యమంలో కాంగ్రెస్ క్రీయా శీలకంగా పనిచేసిన చరిత్ర ఉందన్నారు. స్వలాభలకోసం అధికారం కోసం మాత్రామే బిజెపి పనిచేస్తుందన్నారు. రాబోవు రోజుల్లో ప్రజలు బిజెపికి తగిన బుద్ధి చెబుతారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాలాగౌడ్, రవిందర్ రెడ్డి, రాజిరెడ్డి, కాళిదాస్, శ్రీధర్, యాదగిరి, స్వామి, చంద్రశేకర్, జెలెందర్ రెడ్డి, మమ్ము గౌడ్, అనిల్, భూపాల్ రెడ్డి, మధు, భూమయ్య, నవీణ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### రాహుల్‌పై అనర్హత వేటు సరైందికాదు

**గజ్వేల్, మార్చి 25 (ప్రభాతవార్త):** బిజెపి కుట్రలో భాగంగానే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై ఎంపి పదవికి అనర్హత వేటు వేసినట్లు కాంగ్రెస్ పార్టీ పిసిసి డెలిగేట్ సభ్యుడు మాదాడి జశ్వంత్‌రెడ్డి విమర్శించారు. శనివారం దాచారం, రిమ్మనగూడ గ్రామాల్లో హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహించారు. అనంతరం గజ్వేల్ పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సూరత్ కోర్టు రాహుల్‌గాంధీకి 30 రోజులు గడువు ఇచ్చినప్పటికీ ఆగమేగాలపై ప్రధానమంత్రి నరేంద్రమోడి ఆదేశాలతో పార్లమెంట్ సచివాలయం నుండి అనర్హత ఉత్తర్వులు వెలువడడం సిగ్గుచేటన్నారు. ముఖ్యంగా తన చిరకాల మిత్రుడు ఆదాని అంశాన్ని లేవనెత్తి కమిటీ వేయాలని డిమాండ్ చేస్తుండడంతో జీర్ణించుకోలేక అక్రమ కుట్రలకు తెర లేపినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్రమోడి తీసుకున్న అనాగరిక చర్యతో ప్రతిపక్ష పార్టీలు, ప్రజలకు హెచ్చరిక లాంటిదని తెలిపారు. దేశాన్ని అప్పుల ఊబిలో ముంచి భ్రష్టు పట్టించిన బిజెపి సర్కార్‌కు తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. నియంత పోకడలతో హిట్లర్‌ను మరిపిస్తున్న ప్రధాని నరేంద్రమోడి తన పద్దతి మార్చుకోవాలని హెచ్చరించారు. బిజెపి అగ్రనేతలుగా పేరొందిన అటల్‌బిహార్ వాజ్‌పేయి, ఎల్‌కే. అద్వానిలు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని గౌరవించారని గుర్తుచేశారు. ఈడి, సిబిఐ వంటి సంస్థలచే అక్రమ కేసుల నమోదుతో ప్రతిపక్షాలను బ్లాక్‌మెయిల్ చేస్తున్న బిజెపి చర్యలను దేశ ప్రజలు గమనిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్‌సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడాల శ్రీనివాస్, కృష్ణారెడ్డి, మండల మైనార్టీ అధ్యక్షుడు అజ్గర్, అమృతరెడ్డి, వెంకట్‌రెడ్డి, రమేష్, రాజిరెడ్డి, విజయ్ కుమార్, దేవేందర్, నాగరాజు, నాని పాల్గొన్నారు.


ప్రధాని మోడీ ప్లెక్సీని దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


మెదక్-చేగుంట రహదారిపై మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు


మోదీ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జశ్వంత్‌రెడ్డి

# ఈజీఎస్ పనుల్లో పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యం

## సామాజిక తనిఖీలో మండిపడ్డ ఏపీడీ కౌసల్యదేవి

**నంగునూర్, మార్చి 25, ప్రభాతవార్త :** ఉపాధి హామీ పనుల్లో పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనబడుతుందని ఉపాధి హామీ సామాజిక తనిఖీ బృందం ఏపీడీ కౌసల్యదేవి అగ్రహం వ్యక్తం చేశారు. శనివారం నంగునూర్‌లో 13వ విడత ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ పాల్గొన్నారు. ల్యాండ్ లెవెలింగ్‌లో రైతుల అంగీకార పత్రాలు చూపించకుండానే పనులు చేపట్టారని తనిఖీలో వెల్లడైంది. కోవిడ్ సమయంలో ఉపాధి కూలీలు హాజరు అయినట్లు చూపించారు కానీ హాజరు రిజిస్టర్‌లో పేరు నమోదు చేయలేదు. మండలంలోని అనేక చోట్ల పనులు చేయకుండానే బిల్లుల చెల్లింపు జరిగినట్లు స్పష్టమైంది. చాలా గ్రామాల్లో ఉపాధి పనుల కోసం దరఖాస్తులు స్వీకరించడం లేదని ఫిర్యాదులు వచ్చినట్లు తనిఖీలో తెలిపోయింది. ఘనపూర్ గ్రామంలో ముగ్గురు రైతులకు సంబంధించ ఇ 2000 నీలగిరి మొక్కలు నాటినప్పటికి పనీ ప్రదేశంలో సామాజిక తనిఖీ సందర్భంగా మొక్కలు లేకపోవడం పట్ల అక్కడ మొక్కలు నాటార లేదా స్పష్టం కాలేదు. మండలంలో అక్రమాలు చోటు చేసుకున్నట్లు వెలుగులోకి వచ్చాయి. 3669 పని దినాలకు గానూ రూ.11,65 లక్షల లేబర్ కాంపోనెట్ కింద పనులు చేపట్టడం జరిగిందన్నారు. అందులో రూ. 3 కోట్ల 30 లక్షల మెటీరియల్ ఖర్చుల కింద నిధులు చెల్లించడం జరిగింది. అందులో రూ.19,95 కోట్ల నిధులు ఉపాధి హామీ కూలీలకు చెల్లింపులు జరిగినట్లు రికార్డులు చెబుతున్నాయి. నంగునూర్ మండలంలోని 24 గ్రామ పంచాయతీలు ఉండగా 9 గ్రామ పంచాయతీలు మాత్రమే సోషల్ అడిట్ నిర్వహించారు. గట్లమల్యాల, కోనాయిపల్లి, పాలమాకుల, మైసంపల్లి,ఘనపూర్, వెంకటాపూర్, దర్గపల్లి, ముంద్రాయి, తిమ్మాయిపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ పనుల విషయంలో జరిగిన సామాజిక తనిఖీలో 36 వేల 637 జరిమానాలు చెల్లించేలా సిఫారసు చేసినట్లు ఏపిడి కౌసల్యదేవి పేర్కొన్నారు. మిగత గ్రామాల్లో సామాజిక తనిఖీలు కొనసాగుతున్నాయి. అనేక గ్రామాల్లో ఎంపిడిఓ పాస్ అర్డర్ లేకుండానే చెల్లింపులు జరిగినట్లు తనిఖీలలో వెల్లడైంది. మండలంలో పంచాయతీ కార్యదర్శుల పనితీరు బాగలేదని ఏపిడి తెలిపారు. ఉపాధి హామీ కూలీల జాబ్ కార్డులను కొత్త సాఫ్ట్ వేర్‌లో అప్డేట్ చేయడంలో పంచాయతీ కార్యదర్శులు పూర్తిగా విఫలమయ్యారని అమె మండిపడ్డారు. కార్యక్రమంలో అసిస్టెంట్ విజిలెన్స్ అధికారిఇ ప్రభాకర్, ఎస్అర్‌పి హరీఫ్, ప్రదీప్‌కుమార్, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.


ప్రజా దర్బర్ నిర్వహిస్తున్న దృశ్యం

## రెచ్చిపోతున్న మైనింగ్ మాఫియా

### -మట్టి దిబ్బలు పడి డ్రైవర్ మృతి

**జహీరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** మట్టిని తవ్వుతుండగా మట్టి దిబ్బలు పడి ఓ యువకుడు అనంత లోకాలకు చేరిపోయాడు. అక్రమంగా మట్టిని తరలిస్తున్నా అధికా రులకు మాత్రం పట్టడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... నియోజకవర్గంలోని కోహీర్ మంలంలోని చింతల్ ఘట్ గ్రామ శివారులో ఉదయం 4 గంటల ప్రాంతంలో చిలమామిడికి వెళ్లే దారిలో అక్రమంగా ఎర్ర మట్టిని జేసిబి వాహనం సహకారంతో మట్టిని పెకలిస్తున్నారు. పే నుంచి మట్టి దిబ్బలు జేసిబి డ్రైవర్ యండి మాజిద్ భాష (20)పై పడటంతో యువకుడు అక్క డికి అక్కడే మృతి చెందాడు. మృతి చెందిన డ్రైవర్ జహీరాబాద్ మండలం షేఖాపూర్ గ్రామానికి చెందిన యండి మాబులీ కుమారుడిగా గుర్తించారు.

### రెవిన్యూ అధికారుల ఉదాసీనతతోనే ప్రమాదం

అక్రమంగా మట్టిని తరలిస్తున్నా రెవిన్యూ అధికారులు పట్టీ పట్టనట్లుగా వ్యవహరించడం మూలంగానే ప్రమాదం చోటు చేసుకుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా అధికారుల చేతులు తడిపితే గమ్మును కూర్చోవడం మూలంగానే ప్రభుత్వ ఖజానాకు నష్ట కల్గడంతో పాటు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమంగా మట్టిన తరలిస్తున్న మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



మట్టిని తరలిస్తున్న జేసిబి దృశ్యం, మట్టి దిబ్బలు పడి మృతి చెందిన జేసిబి డ్రైవర్ (ఫైల్) దృశ్యం


కార్యక్రమంలో మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్

## జగదేవ్‌పూర్ బిఆర్‌ఎస్ బూత్ కమిటీల ఏర్పాటు

### పనగట్ల శ్రీనివాస్‌గౌడ్

**జగదేవ్‌పూర్, మార్చి 25 (ప్రభాతవార్త):** గజ్వేల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ గ్రామస్థాయి బూత్ కమిటీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి జగదేవ్‌పూర్ మండలం ప్రథమ స్థానంలో నిలిచిందని మండల పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. శనివారం మండలకేంద్రంలో బిఆర్‌ఎస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుండి ముఖ్య నాయకులు, కార్యకర్తలు తరలిరాగా వారితో కలిసి బూత్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లోని బిఆర్ఎస్ బూత్ కమిటీలు పూర్తిస్థాయిలో వేయడం జరిగిందని, 42 బూత్ కమిటీలను ఏర్పాటు చేశామని తెలిపారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేస్తామని, బూత్ కమిటీ సభ్యులు పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలేషంగౌడ్, ములుగు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ గుండా రంగారెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేష్, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు కావ్య దర్గయ్య, కొండపోచమ్మ ఆలయ చైర్మన్ జంబుల శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి భగవంతం, జగదేవ్‌పూర్ ఎంపిటిసి కవిత, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, జగదేవ్‌పూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ద నాగరాజు, వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, సర్పంచ్‌లు పిట్టల రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగని అయిలయ్య, నాయకులు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## అన్ని గ్రామాలకు నేరుగా రవాణా వ్యవస్థ

**మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి**

**రామాయంపేట, మార్చి 25, ప్రభాతవార్త :**

అన్ని గ్రామాలకు నేరుగా రవాణా వ్యవస్థను మెరుగుపర్చామని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. రామాయంపేట మండలం దామరచెరువు గ్రామానికి మంజూరైన తారురోడ్డు పనులకు శనివారం నాడు శంకుస్థాపన చేయడంతో పాటు రామాయంపేట మార్కెట్ కమిటీ కార్యాలయంలో పొద్దుతిరుగుడు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ఏరాష్ట్రంలో లేనటువంటి రవాణా వ్యవస్థ మెరుగుపర్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని ఆమె పేర్కొన్నారు. గ్రామాలు, మండలాలు, జిల్లాలకు నేరుగా రహదారి వ్యవస్థను అనుసంధానం చేసుకున్నామని ఆమె అన్నారు. మెదక్ నియోజకవర్గంలో గిరిజన తండాలకు తారురోడ్డు నిర్మాణానికిగాను రూ. 56 కోట్లు మంజూరయ్యాయని, ఈమేరకు దామరచెరువు గ్రామానికి తారురోడ్డు నిర్మాణానికి గాను రూ.90 లక్షలు మంజూరైయాని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దీనితోపాటు దామరచెరువు తాండాకు తారురోడ్డు నిర్మాణానికి గాను రూ. 1.60 కోట్లు మంజూరైనాయని ఆమె పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ రైతుల శ్రేయస్సుకై కృషి చేస్తున్నారని, కేంద్రం సహకరించకపోయినా రాష్ట్రంలో ధన్యా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి రైతులను ఆదుకున్న ఘనత కేసీఆర్‌కే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిణి ఆశాకుమారి, స్థానిక మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్, సహకార సంఘం చైర్మెన్ బాదె చంద్రం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సరాఫ్ యాదగిరి, ఎంపిపి అధ్యక్షుడు బిక్షపతి, తహాశీల్దార్ మన్నన్, రామాయంపేట, నిజాంపేట మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి మహేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, దామరచెరువు సర్పంచ్ పడాల శివప్రసాద్‌రావు, ఎంపిటీసీ పాకాల శ్రీలత, ఉపసర్పంచ్ దండు రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు దేమె యాదగిరి, చిలుక గంగాధర్, సీఈవో పుట్టి నర్సింలు, పార్టీ నాయకులు పాకాల శ్రీధర్‌రావు, ధర్మారం సిద్దిరామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశసంపదను కార్పోరేట్‌కు దోచిపెడుతున్న మోడీ ప్రభుత్వం

**సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

**రామాయంపేట, మార్చి 25, ప్రభాతవార్త :**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సబ్సిడీలు రుణమాఫీల పేరుతో దేశ సంపాదనను, కార్మికులు, రైతులు, రైతు కూలీల కష్టాన్ని కర్పోరేట్లకు దోచిపెడుతుందని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ఆరోపించారు. సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన జనచైతన్య యాత్ర శినవారం మెదక్ జిల్లాకు చేరుకుంది. జిల్లా శివారు ప్రాంతమైన రామాయంపేట వద్ద సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చుక్కా రాములు, మెదక్ జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం, అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, నాయకులు బాలమణితో పాటు వందలాదిమంది సిపిఐ(ఎం) కార్యకర్తలు వారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సుమారు 100 బైక్‌లతో పెద్ద ఎత్తున రామాయంపేట పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. మెదక్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో జాన్ వెస్లీ మాట్లాడుతూ కేంద్రలోని మోడీ ప్రభుత్వం సంక్షేమం, సబ్సిడీలను తగ్గించి గ్యాస్, డీజీల్, పెట్రోల్, నిత్యావసర ధరలను విపరీతంగా పెంచుతుందన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం, ఉన్న ఉద్యోగాలను ఊడగొడుతూ, ఇప్పటికే 27 లక్షల ఉద్యోగాలను తీసివేశారని వివరించారు. దేశ సంపదలో 40 శాతం సంపద కేవలం పదిమంది దగ్గరే ఉందని, దీనికి మోడీ ప్రభుత్వ విధానాలే కారణమన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించకుండా మత ఘర్షణలు రెచ్చగొట్టి తప్పించుకుంటుందన్నారు. దేశంలో రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి, మనువాదాన్ని అమలు చేయాలని కుట్ర జరుగుతుందని ఆరోపించారు. గత ప్రధానులు వాళ్ల హయంలో ఎన్నో కొన్ని ప్రభుత్వ రంగ సంస్థలు స్థాపించగా, మోడీ ఒక్క ప్రభుత్వ రంగ సంస్థను కూడా స్థాపించకపోగా, 16 ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేశారని దుయ్యబట్టారు. ఇంకా ప్రభుత్వ సంస్థలను అమ్మే ప్రయత్నంలోనే కేంద్ర ప్రభుత్వం ఉందన్నారు. కేంద్రానికి వ్యతిరేకంగా మాట్లాడిన రాష్ట్రాల మీదికి ఈడీలు, సిబిఐలతో కేసులు పెట్టిస్తున్నారని ఆరోపించారు. మోడీ నియంతృత్వ ధోరణిని, మతోన్మాద విధానాలను, బిజెపి వైఫల్యాలను అభ్యుదయవాదులు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, ప్రజలు ఎండగట్టాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలో బిజెపి మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న టీఆర్ఎస్‌కు మద్దతిస్తామని, అలాగే రాష్ట్రంలో ఉన్న సమస్యలపై టీఆర్ఎస్‌తో పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాగర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవి రమణ, ఎస్.రమ, మెదక్ జిల్లా కమిటీ సభ్యులు ధర్మానాయక్, విజయ్, సోమన్న, రవితో పాటు పలువురు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలు కూల్చివేసిన రెవెన్యూ అధికారులు



అక్రమ కట్టడాలు కూల్చివేయిస్తున్న రెవెన్యూ అధికారులు

**పటాన్‌చెరు, మార్చి25 ప్రభాతవార్త:**

ప్రభుత్వ భూమిలో నిర్మించిన కట్టడాలను కూల్చివేసిన రెవెన్యూ అధికారులు. పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 266, 267, 309లలో దేవాలయ ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మించిన ఇళ్లను శనివారం పోలీసుల పటిష్ట బందోబస్తు నడుమ రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ పరమేష్ మాట్లాడుతూ చిట్కుల్ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 266, 267, 305, 309లలో సుమారు 8 ఎకరాల 6 గుంటల భూమిలో అన్ని రకాల సర్వేలను నిర్వహించి దేవాలయ భూములుగా గర్తించి హద్దు బందులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ భూమిలో గతంలో ఎన్నిసార్లు నిర్మాణాలు చేపట్టొద్దని హెచ్చరించి ఖాళీ చేయాలని సూచించినా వినకపోవడంతో నేడు పూర్తిగా ఆ నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు.

## నాయకత్వలోపంతో నష్టపోతున్న కార్మికులు

**బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్**

**సదాశివపేట, మార్చి 25, ప్రభాతవార్త:** మూడ దశాబ్దాల క్రితం ప్రారంభమైన ఎంఆర్ఎఫ్ కర్మాగారంలో పని చేస్తున్న కార్మికులకు నేటి వరకున్యాయం జరగడం లేదని, అందుకు యూనియన్ నాయకత్వమే ప్రధాన కారణమని భారతీయ జనతా పార్టీ హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ఆరోపించారు. శనివారం సంగారెడ్డి జిల్లా సదాశివపేట గ్రామ శివారులోని ఎంఆర్ఎఫ్ కర్మాగార యూనియన్ ఎన్నికలను పురష్కరించుకుని దుర్గా ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. కర్మాగారంలో 2003లో మొదటి మారు యూనియన్ ఎన్నికలు జరిగినట్లు గుర్తు చేశారు. షేర్ మార్కెట్‌లోఎంఆర్ఎఫ్ కర్మాగారం దేశంలోనే మొదటి స్థానంలో నిలించిందన్నారు. కర్మాగార షేర్ విలువ 84వేలకు పెరిగిందని, కార్మికులకు జీతాలు మాత్రం తక్కువగానే చెల్లిస్తున్నా నాయకత్వం అడిగిందిలేదని ఆందోళన వ్యక్తం చేశారు. కర్మాగార కార్మికులు గత 32 సంవత్సరాలుగా నాయకత్వంతో మోసపోతూనే ఉన్నారని, అందుకు మల్లేశం అభ్యర్థిత్వాన్ని కార్మికులు ఎన్నికల్లో బలపర్చాలని సూచించారు. మల్లేశంకు ఈపిఎఫ్ ట్రస్ట్ బోర్డులో పనిచేసిన అనుభవం, బిఎంఎస్ నాయకత్వంలో పని చేసిన అనుభవం సైతం ఉందన్నారు. కార్యక్రమంలో బిఎంఎస్ అధ్యక్షులు మల్లేశం, బిఎంఎస్ నాయకులు రాంమోహన్, వివరాజ్ పాటిల్, రాజిరెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీపై అనర్హత వేటు.. ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ

## టిపిసిసి ప్రధాన కార్యదర్శి హరికృష్ణ



సిద్దిపేటలో మోడీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని టిపిసిసి ప్రధాన కార్యదర్శి పూజల హరికృష్ణ అన్నారు. రాహుల్‌గాంధీ లోక్ సభ సభ్యత్వం రద్దు చేయడంపై జిల్లా కేంద్రంలోని ముస్తాబాద్ చౌరస్తాలో శనివారం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేసి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా నినాదాలు చేశారు. అనంతరం పూజల హరికృష్ణ మాట్లాడుతూ మోడీ, అదాని చీకటి కుంభకోణాలను రాహుల్‌గాంధీ లోక్ సభలో ప్రశ్నించడంపై అనర్హత వేటు వేయడం సిగ్గుచేటన్నారు. దేశంలో నిర్బంధం,నియంత పాల నడుస్తుందన్నారు. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు వచ్చిన స్పందన చూసి ఓర్వలేకనే మోడీ ప్రభుత్వం భయపడి ఇలాంటి చర్యలకు పాల్పడుతుందన్నారు. రాహుల్‌గాంధీపై వేసిన అనర్హత వేటును వెంటనే వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో అందోళనలు ఉధృతం చేస్తామన్నారు.పార్టీ నాయకులు కలిమొద్దీన్,అంజిరెడ్డి, కనకయ్య, యాదగిరి, రాజేశ్వర్‌గౌడ్,వహబ్,అజ్మత్, శివకుమార్,మీసం మహేందర్, ప్రతాప్, మహిపాల్‌రెడ్డి, ఉమరెడ్డి, అంజన్న, పర్శరాములు, అర్జున్, ప్రవీణ్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, షాదుల్లా, మజీద్, రాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**మిరుదొడ్డిలో..**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిరంకుశ పాలన కొనసాగిస్తూ ప్రతిపక్షాల గొంతు నొక్కె ప్రయత్నం చేస్తుందని దుబ్బాక నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చైన్నె భూపాల్‌గౌడ్, నేరళ్ల భూమగౌడ్‌లు అన్నారు. శనివారం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ సర్కారు కార్పోరేట్ శక్తుల కొమ్ముకాస్తుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బిజెపి సర్కారుకు రాబోయే



మిరుదొడ్డిలో మోడీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న దృశ్యం

రోజుల్లో ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు సుదర్శన్, ఎం.డి. ఏదుల్ తదితరులు పాల్గొన్నారు.

**చిన్నకోడూరులో..**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నా విధానాలు, రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. రాహుల్‌గాంధీపై అనర్హత వేటు ప్రజాస్వామ్యానికి, భావ ప్రకటన స్వేచ్ఛకు గొడ్డలిపెట్టులాం టిదన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మిట్టపల్లి గణేష్, జంగిటి శ్రీనివాస్, రమేష్, మిట్టపల్లి కనకరాజు,ఎల్లయ్య, బంక చిరంజీవి, సత్యనారా యణ, అజ్జుయాదవ్, వినోద్, నారాయణరెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

**హిట్లర్ పాలన తలపిస్తున్న మోడి సర్కార్**

**గజ్వేల్, మార్చి 25 (ప్రభాతవార్త):**

భారతదేశంలో నరేంద్రమోడి పాలన హిట్లర్ పాలనను తలపిస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాయిని యాదగిరి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షరెడ్డిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం గజ్వేల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించి ప్రధాని నరేంద్రమోడి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడి ప్రజా వ్యతిరేక విధానాలను నిలదీస్తున్నారన్న నెపంతో రాహుల్‌గాంధీపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ అక్రమ కేసులు బనాయింపజేస్తున్నట్లు తెలిపారు. బిజెపితో పాటు ప్రధాని నరేంద్రమోడిని విమర్శిస్తున్న ప్రతిపక్ష పార్టీలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ ఈడి, సిబిఐలచే దాడులు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రజా వ్య



చిన్నకోడూరులో మోడీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న దృశ్యం

తిరేక విధానాలపై నరేంద్రమోడి భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకుంటారన్నారు. బడా కార్పోరేట్ ఆదాని అవినీతిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పార్లమెంట్‌లో నిలదీసినందుకే బిజెపి కక్షసాధింపు చర్యలకు పాల్పడిందని, పద్దతి మార్చుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో బిజెపి ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ప్రతిపక్ష పార్టీ నేతలపై వేధింపులకు పాల్పడుతున్న ప్రధాని మోడి అనాగరిక చర్యలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని, పేద వర్గాలను మభ్యపెడుతూ దేశాన్ని అప్పుల పాలు చేసిన బిజెపి సర్కార్‌కు కాలం చెల్లినట్లేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, నేతలు గుంటుకు శ్రీనివాస్, యాదగిరి, వహీద్‌ఖాన్, క్యాసారం బాబా, ఎస్సీ సెల్ నాయకుడు శివుడు తదితరులు పాల్గొన్నారు.



గజ్వేల్‌లో మోడి దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిఫల్ చైర్మన్ మురళీయాదవ్ తదితరులు


## వార్డుల అభివృద్ధికి జనరల్ ఫండ్ నిధులు కేటాయించాలి

**వాడివేడిగా మున్సిపల్ సర్వసభ్య సమావేవం**

**నర్సాపూర్, మార్చి 25.ప్రభాతవార్త:.**

నర్సాపూర్ పట్టణంలోని మున్సిఫలన కార్యాలయంలో మున్సిఫల్ చైర్మన్ మురళీధర్‌యాదవ్ అధ్యక్షతనలో శనివారం మున్సిఫల్ సర్వసభ్య సమావేశం వాడివేడిగా సాగింది.పట్టణంలో కోతుల బెడద తో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని కోతుల బెడద లేకుండా చూడాలని కొందరు సభ్యులు సమావేశంలో పట్టుపట్టడంతో కోతుల బెడద లేకుండా చూడాలని ఫారెస్ట్ రేంజీ అధికారి అంబర్‌సింగ్ కు మున్సిఫల్ చైర్కన్ మురళీయాదవ్ సూచించారు.కౌన్సిలర్లు ఎరుకలి యాదగిరి, పంబళ్ళ రాంచందర్ లు మాట్లాడుతూ మున్సిఫల్ కి వచ్చె జనరల్ పండ్ ను వార్డుల అభివృద్ధికి కేటాయించాలని అడగడంతో మున్సిఫల్ చైర్మన్‌మురళీయాదవ్ కలుగజేసుకొని జనరల్ పండ్ తో వార్డుల్లోవీధిదీపాలు. ఇతర ఖర్చులకు వ్యయం చేస్తున్నామన్నారు. కౌన్సిలర్ లు సంగసాని సురేశ్, గోడ రాజెందర్ లు మాట్లాడుతూ ప్రతిసారి మున్సిఫల్ సర్వసభ్య సమావేశంలో పనులు చేపట్టేందుకే తీర్మానాలు చేస్తున్నారే తప్ప పనుల మాత్రం జరుగడం లేదన్నారు. దంతో మున్సిఫల్ చైర్మన్ మురళీయాదవ్ మాట్లాడుతూ నర్సాపూర్‌లో నిర్మిస్తున్న మున్సిఫల్ భవనం, ఇంటిగ్రేటెడన మార్కెట్ యార్డు నిర్మాణం, గ్రంథాలయ భవనం తో పాటు వార్డుల్లో జరుగుతున్న సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణాల వంటి పనులు జరుగడం లేదా అని సభ్యులకు వివరించారు.ఈ సందర్భంగా మున్సిఫల్ చైర్మన్ మురళీయాదవ్ మాట్లాడుతూ నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిదులు సహకరించలన్నారు. ఈకార్యక్రమంలో మున్సిఫల్ కమీషనర్ వెంకట్‌గోపాల్, మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, కౌన్సిలర్ లు సురేశ్, బుచ్చేష్‌యాదవ్, రాజెందర్‌ర్, యాదగిరి. రాంచందర్, లతరమేశ్‌యాదవ్, సరితా ఆంజనేయులు, లలితబిక్షపతి, వనితా బాల్‌రెడ్డి లక్ష్మినాగేశ్,సిద్ధికి, రుక్కమ్మ తదితరలు పాల్గొన్నారు.

## జలాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు, అన్నదానం



శ్రీజలాంజనేయస్వామి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

**నర్సాపూర్, మార్చి 25 .ప్రభాతవార్త:.**

నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలో శనివారం పురస్కరించుకొని శ్రీజలాంజనేయస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు భక్తులు భక్తి శ్రద్దలతో నియమ నిష్టలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళ అధ్వర్యంలో వేద మంత్రాల మధ్యన జలాంజనేయస్వామికి జలాబిషేకం,పంచామృతాబిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈమేరకు మధ్యాహ్నం దాతలు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలోఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళు, ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీటీసీ సభ్యులు మహేష్‌గుప్త పర్యటన

**శివ్వంపేట, మార్చి25 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం జల్లా పరిషత్ ప్రణాళిక సంఘం సభ్యులు, స్థానిక జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త పలువురికి ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను బాధితులకు అందజేశారు. మండలంలోని దొంతి గ్రామానికి చెందిన కోర్పతి రాణి, భిక్షపతి దంపతులకు నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సహకారతో మంజైరన 60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును మహేష్‌గుప్త అందజేశారు. అదే గ్రామానికి చెందిన గుండు యాదగిరి అనారోగ్యంతో బాధపడుతున్నందున విషయం తెలుసుకొని 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. దొంతి గ్రామానికి చెందిన ఉప్పరి రాములు మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన గోనెగారి రమేష్ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న దృష్ట్యా వారింటికి వెళ్లిన మహేష్‌గుప్త 5 వేల రూపాయల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. అనంతరం చిన్నగొట్టిముక్కుల గ్రామానికి వెళ్లి అదే గ్రామానికి చెందిన సయ్యద్ సలీం అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని వారిని పరామర్శించి 5 వేల రూపాయల నగదు అందజేశారు.



మండల సమాఖ్య సమావేశంలో మాట్లాడుతున్న అదనపు జిల్లా గ్రామీణాబివృద్ధి అధికారి భీమయ్య తదితరులు

## బ్యాంక్ లింకేజీ టార్గెట్ వంద శాతం సాధించాలి

**అదనపు జిల్లా గ్రామీణాబివృద్ధి అధికారి భీమయ్య**

నర్సాపూర్, మార్చి 25.ప్రభాతవార్త:.

ఈ ఆర్థిక సంవత్సరం బ్యాంక్ లింకేజీ టార్గెట్ వంద శాతం సాధించాలని అదనపు జిల్లా గ్రామీణాబివృద్ధి అధికారి భీమయ్య పేర్కొన్నారు శనివారం నర్సాపూర్ మండల సమాఖ్య లో నిర్వహించిన మండల సమాఖ్య సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ పంఘాల అధ్యక్షకార్యదర్శుల నుద్దేశించి ఆయన మాట్లాడుతూప్రస్తుతం మహిళా సంఘాలకు బ్యాంక్ నుండి అత్యదికంగా 20 లక్షలు, స్త్రీనిధి నుండి 6 లక్షలు అప్పు తీసుకునే పరపతి స్థాయికి ఎదగారన్నారు. ఆర్థిక అక్షరాస్యత పై మహిళా సంఘాలకు దీని ప్రాముఖ్యతను వివరించారు.ప్రతి నెల జరిగే బ్యాంక్ లావాదేవిలను స్వతంత్రంగా చూసుకోవాలని సూచించారు. అనంతరం సిబ్బందిచే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎపిఎం, సిసి, ఆఫీస్ సిబ్బంది బ్యాంక్ లింకేజీ స్త్రీనిధి బకాయిలు తగ్గించడం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు మరియు ఇతర ఆంశాలపై మా ట్లాడారు. జిల్లా కలెక్టర్ మన పై ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకునేల టారె ట్‌లు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈకార్యక్రమంలో అదనపు జిల్లా గ్రామీణాబివృద్ధి అధికారి భీమయ్య తో పాటుఏపిఎం గౌరిశంకర్, సిసి లు దేవిసింగ్, రవిందర్, ప్రవీణ, బాగ్య, సమత, అకౌంటెంట్ మల్లేషం, ఆపరేటర్ సురేశ్, లక్ష్మి, అధ్యక్ష కార్యదర్శులు మమత, గీతా తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్‌లను అవమానించడం ఎంత వరకు సమంజసం

**ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు అశోక్‌గౌడ్**

**నర్సాపూర్, మార్చి 25.ప్రభాతవార్త:.** గ్రామ పంచాయతీల అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమానికి ఉప సర్పంచ్‌లను ఆహ్వానించక పోవడం దారుణమని ఈ విషయంలో ఉప సర్పంచ్‌లను అవమాన పర్చడం ఎంత వరకు సమంజసమని ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు అశోక్‌గౌడన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ఉప సర్పంచ్‌ల సహకారం ఉండగా గ్రామాబివృద్ధికి ఎంతగానో తొడ్పడుతున్న ఉప సర్పంచ్‌లను గ్రామ పంచాయతీ అవార్డు ప్రదానోత్స వానికి ఆహ్వానించక పోవడం ఉప సర్పంచ్‌లను అవమాన పరచడమేనన్నారు. దీంతో ఉప సర్పంచ్‌లను అవమాన పరచడం పటలన ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉప సర్పంచ్‌లు లేనిదే గ్రామా ల్లో అభివృద్ధి సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శుల తోనే అభివృద్ధి జరిగిందాఅని ప్రశ్నించారు. ఈమేరకు ఉపసర్పంచ్ లపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని ఆయన మండి పడ్డారు. ఈ విదంగా ఉప సర్పంచ్‌లను అవమాన పరచడం తగదని ఆశోక్‌గౌడ్ అన్నారు.

## జనచైతన్య యాత్రకు స్వాగతం పలికిన వివిధ పార్టీల నాయకులు

**నర్సాపూర్, మార్చి 25.ప్రభాతవార్త:.**

సినిఎం పార్టీ అధ్వర్యంలో చేపడుతున్న జనచైతన్య యాత్ర శనివారం నర్సాపూర్ నకు చేరుకుంది. ఈసందర్భంగా టిఆర్ఎస్, బిఎస్‌పి పార్టీలకు చెందిన నాయకులు స్వాగతం పలికారు ఈసందర్భంగా నర్సాపూర్ ఎంపిపి వెంకటనర్సింగరావు మాట్లాడుతూ సిపిఎం పార్టీ అధ్వర్యంలో చేపడుతున్న జనచైతన్య యాత్రకు టిఆర్ఎస్ పార్టీ తరపున మద్దతు ఉంటుందని అన్నారు.

మునుగోడులో వామపక్షాల మద్దతుతోనే టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే గెలుపొందారని అన్నారు.ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నపార్టీ సిపిఎం పార్టీ అని కొనియాడారు. స్వాగడతం తెలిపిన వారిలో పెద్దచింతకుంట గ్రామ సర్పంచ్ గుండెశివకుమార్, బిఎస్‌పి పార్టీ శాంతకుమార్, రమేశ్, సిపిఎం నాయకులు మహేందర్‌రెడ్డి, కడారి నాగరాజు, సురేశ్ తదితరులున్నారు.



సిపిఎం జనచైతన్య యాత్రకు స్వాగతం పలికిన వివిధ పార్టీల నాయకులు తదితరులు



రెవెన్యూ సిబ్బంది న్యాయం చేయడం లేదని చిన్నంగారి నాగరాజు డీజిల్‌పోసుకోని ఆత్మహత్యా యత్నం చేసిన దృశ్యం


## అక్రమంగా భూమిని కబ్జా చేశారని రైతు ఆత్మహత్యాత్నం

**కౌడిపల్లి, మార్చి 25, ప్రభాతవార్త:**

తన తండ్రి పేర పట్టాపాసు పుస్తకంలో ఉండాల్సిన భూమిని ఆక్రమంగా మరోకరు కబ్జా చేశారని, తనకు న్యాయం చేయాలని ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరిగి ఫలితం లేకపోవడంతో రైతు ఒంటిపై డిజిల్ పోసుకొని తహశీల్దార్ కార్యాలయంలో ఆత్మహత్య యత్నం చేసుకున్న సంఘటన శనివారం నాడు కౌడిపల్లి తహశీల్దార్ కార్యాలయంలో చోటుచేసుకుంది. భాదితుని కథనం ప్రకారం మండల కేంద్రమైన కౌడిపల్లి గ్రామానికి చెందిన చిన్నంగారి నాగరాజు యాదవ్ తండ్రి చిన్నంగారి దుర్గయ్య యాదవ్ పేర సర్వే నం 496/2లో 1.39 గుంటల భూమి కల్గిఉన్నమని తెలిపారు. కాగా నేడు ఆదే గ్రామానికి చెందిన పోల లావణ్య, పోల పద్మ, పోల జయసుధ పేరు మీద ధరణి రికార్డుల ప్రకారం మార్పిడి జరిగిందని బాధితుడు ఆరోపించారు. వాస్తవానికి సర్వే నం. 496/2లో 1.39 గుంటల భూమిని ఆదే గ్రామానికి చెందిన సాలె సత్తమ్మ నుండి విక్రయం చేయగా 1996లో తన తండ్రి చిన్నంగారి దుర్గయ్య యాదవ్ పేర ఫైల్ పట్టా వచ్చిందని ఆయన తెలిపారు. గత కొన్ని నెలల క్రితం తన తండ్రి రోడ్డు ప్రమాదంలో మరణించగా తండ్రి పేర ఉన్న భూమిని తన తల్లి పేర పౌతి చేయడానికి ధరఖాస్తు చేసుకోగా అట్టి భూమి ఆదే గ్రామానికి చెందిన సాలే కంసమ్మ పేర 2013లో మార్పిడి చేసినట్లు చూపిస్తుంది. మా భూమి ఏవిధంగా ఇతరుల పేర మార్పిడి చేస్తారని తహశీల్దార్, ఆర్డీవో, కలెక్టరేట్ కార్యాలయాల చుట్టు తిరిగి మొరపెట్టుకున్న ఫలితం దక్కలేదని ఆయన అన్నారు. లక్షల విలువ చేసే భూమి తనకు దక్కదేమోనని ఆవేదనతో ఆత్మహత్య యత్నం చేసుకున్నట్లు బాధితుడు బోరున విలపిస్తు వివరించారు. ఏది ఏమైన ధరణి ఆఫరేటర్ మాయజాలంతోనే మా భూమి ఇతరుల పేర మార్పిడి జరిగి ఉండవచ్చని బాధితులు అనుమానాలను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు విచారణ చేసి తమకు న్యాయం చేయాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయమై డిప్యూటి తహశీల్దార్ తారబాయిని వివరణ కోరగా సమగ్ర విచారణ చేసి ఉన్నతాదికారులకు నివేదిక అందించి తదుపరి చర్యలు తీసుకుంటామని ఆమే అన్నారు. కాగా ప్రస్తుతం కబ్జాలో ఉన్న వ్యక్తులను వివరణ కోరగా చిన్నంగారి దుర్గయ్య యాదవ్ నుండి కెశవరావ్‌కు ఆ తర్వాత హైదరాబాద్ వ్యక్తులు కొనుగోలు చేయగా వారి నుండి మేము విక్రయం చేసుకున్నట్లు వారు తెలిపారు.

## జిల్లా నూతన డిసిఎస్‌ఓగా బ్రహ్మారావు

**మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించిన రేషన్ డీలర్లు**



డిఎస్‌ఓను సన్మానిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్/కొమురవెల్లి, మార్చి 25, ప్రభాతవార్త :**

జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిగా బ్రహ్మారావు శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. దీంతో జిల్లా చౌకధరల దుకాణం రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్వర్యంలో డిసిఎస్‌ఓను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం రేషన్ డీలర్ల సమస్యలను డిసిఎస్‌ఓకు వివరించారు. రేషన్ డీలర్ల సంఘం నాయకులు వంగరి నాగరాజు, కూర ప్రకాష్, నారాయణరెడ్డి, నర్సింలు, వెంకటేశం, యాదగిరి, నారాయణ, కృష్ణ, యాదగిరి, నగేష్, నరేందర్ పాల్గొన్నారు.

**కొమురవెల్లి మండలశాఖ ఆధ్వర్యంలో..**

జిల్లా వివిల్ సప్లైశాఖ అధికారిగా సిహెచ్ బ్రహ్మారావు పదవీ బాధ్యతలు స్వీకరించడంతో జిల్లా రేషన్ డీలర్ల సమాఖ్య, టి.రాష్ట్ర రేషన్ డీలర్ల ఐక్యవేదిక కన్వీనర్ దొమ్మాటి రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి చంద్రం, ఈపాస్ విజన్ టెక్ ఇంజనీర్ల బృందం శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. అనంతరం విజ న్‌టెక్ ఇంజనీర్లు, రేషన్ డీలర్ల కార్యవర్గ సభ్యులతో నూతన క్యాలెండర్‌ను అవిష్కరించారు.నాయకులు తాడూరి లక్ష్మణ్, గూడెం వెంకన్న, యాదగిరి, పర్శరామ్, అంజన్న, ఈపాస్ జిల్లా మేనేజర్ అనిల్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో నెమలి మృత్యువాత

బెజ్జంకి, మార్చి 25, ప్రభాతవార్త :
రోడ్డు ప్రమాదంలో జాతీయ పక్షి నెమలి మృత్యువాత పడిన సంఘటన శనివారం మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. శనివారం ఉదయం సమయంలో రాజీవ్ రహదారిపై ఎదో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో రోడ్డు దాటుతున్న నెమలి అక్కడిక్కడే మరణించింది. అటవిశాఖ సిబ్బందికి సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకోని పోస్టుమార్టం నిమిత్తం గ్రామంలో గల ప్రభుత్వ పశువైద్యశాలకు తరలించారు. పశువైద్యాధికారి హరిత పోస్టుమార్టం నిర్వహించి రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు నిర్ధారించారు. అనంతరం వీఆర్ఎ సహకారంతో అటవిశాఖ సిబ్బంది ఖననం చేశారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభం



సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రజాప్రతినిధులు

చిన్నకోడూరు, మార్చి 25, ప్రభాతవార్త :
చిన్నకోడూరు మండల కేంద్రంలో పోచమ్మ దేవాలయంకు సీసీ రోడ్డు మంజూరు చేయాలని అడగగానే రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయడంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన మంత్రి హరీష్‌రావుకు విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పానుగంటి రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ కాముని ఉమేష్‌చంద్ర, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీనివాస్, బిఅర్ఎస్ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, ఎంపిటిసి పానుగంటి శారద రమేష్, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పానుగంటి రమేష్, ఉప సర్పంచ్ తడకమడ్ల శ్రీకాంత్, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు దుర్గాచారి, సత్యనారాయణ,విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్టు కొమ్మను విరగొట్టిన వాహనదారుడికి జరిమానా



జరిమానా విధిస్తున్న అధికారి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :
జిల్లా కేంద్రంలో హరిత హారం చెట్టు కొమ్మ విరగొట్టిన వాహనదారుడికి మున్సిపల్ అధికారులు రూ.3 వేల జరిమానా శనివారం విధించారు. జిల్లా కేంద్రంలోని కరీంనగర్ రోడ్డులో మహారాష్ట్రకు చెందిన డీసీఎం డ్రైవర్ విక్రమ్ తన వాహనంతో హరిత హారం చెట్టును ఢీ కొట్టారు. దీంతో చెట్టు కొమ్మ విరిగిపోయింది. విషయం తెలుసుకున్న హరిత హారం అధికారి ఐలయ్య సంఘటన స్థలానికి చేరుకొని డీసీఎం డ్రైవర్‌కు మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్ అదేశాల మేరకు రూ.3 వేల జరిమానా విధించారు. హరిత హారం చెట్లను నరికిన, కొమ్మలు విరగొట్టిన చర్యలు తప్పవని మున్సిపల్ అధికారులు హెచ్చరించారు.

## తడి, పొడి చెత్తతో ఎరువులు తయారు చేయవచ్చు

### జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న రోజాశర్మ

చిన్నకోడూరు, మార్చి 25, ప్రభాతవార్త :
తడి, పొడి చెత్తతో ఎరువులు తయారు చేయవచ్చునని సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. మండల పరిధిలోని కిష్టాపూర్‌లో స్వచ్ఛభారత్ మిషన్‌పై ప్రజాప్రతినిధులకు, అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ మహిళలు తడి, పొడి చెత్తను వేర్వేరుగా చేసి ఇవ్వాలన్నారు. గ్రామాల్లో చెత్తను సేకరించే వాహనం వచ్చినప్పుడు అందులో వేయాలన్నారు. పరిసరాలు బాగుంటేనే అరోగ్యాలు బాగుంటాయన్నారు. గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలన్నారు. ప్లాస్టిక్ వినియోగంతో అనారోగ్యాల పాలవుతామన్నారు. ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుకుందమన్నారు. ఎంపిపి కూర మాణిక్యరెడ్డి, వైస్ ఎంపిపి కీసర పాపయ్య, సర్పంచ్‌లు కవిత,స్వరూప ఎల్లాగౌడ్, ఎల్లయ్య, బాబు,శ్రీనివాస్, జ్యోతి అంజనేయులు రాజాబాయ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తుక్కాపూర్‌లో భక్తిశ్రద్ధలతో బోనాల ఊరేగింపు



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

కొల్చారం, మార్చి25 ప్రభాతవార్త:
కొల్చారం మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామంలో శనివారం ఎల్లమ్మ తల్లికి గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో బోనాల ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, యువకుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఎల్లమ్మ తల్లికి ప్రదక్షిణలు నిర్వహించి బోనాలను సమర్పించారు. శనివారం ఉదయం నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర ఉత్సవాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని సర్పంచితో పాటు బీఆర్ఎస్ నాయకులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి శివ్వప్పగారి మాధవి శ్రీశైలం, మహిళలు, యువకులు, గ్రామస్థులు రవీందర్, శ్రీశైలం, శ్రీకాంత్, విశ్వపతి, శంకర్, ఆంజనేయులు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సర్పంచి వీరారెడ్డి దంపతులు

## ప్రతి ఒక్కరూ నిత్యం దైవాన్ని పూజించాలి

### -శ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి

**కొల్చారం, మార్చి25 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ నిత్యం దైవాన్ని పూజించాలని, ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలని రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి అన్నారు. శనివారం కొల్చారం మండలం ఎనగండ్ల గ్రామంలో శ్రీ కృష్ణానంద స్వామి ఆశ్రమ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కొల్చారం మండలం ఎనగండ్ల గ్రామ శివారులోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో శ్రీ కృష్ణానంద ఆశ్రమ వార్షికోత్సవ కార్యక్రమాలను రంగంపేట పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలోని శివలింగానికి మంజీరా నది నుండి తీసుకువచ్చిన జలంతో అభిషేకం నిర్వహించారు. గ్రామ సర్పంచి దమ్మన్నగారి వీరారెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీశంకర్, కొల్చారం మండలం రైతు సమన్వయ సమితి అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కోరబోయిన కాశీనాథ్ దంపతులు ఆలయంలోని శివలింగానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి శ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిత్యం దైవాన్ని పూజిస్తే తత్ఫలితాలు కలుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్ బాలరాజు, గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## యువతను ప్రోత్సహించడానికే క్రికెట్ కిట్ల పంపిణీ



క్రీడాకారులకు క్రికెట్ కిట్లను పంపిణీ చేస్తున్న వంశీధర్‌రావు

సిద్దిపేట రూరల్, మార్చి 25, ప్రభాతవార్త :
యువతను క్రీడ రంగంలో ప్రోత్సహించడంలో భాగంగానే క్రికెట్ క్రీడాకారులకు స్వర్గీయ కల్వకుంట్ల రంగారావు ఫౌండేషన్ అధ్వర్యంలో కిట్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట వంశీధర్‌రావు అన్నారు. సిద్దిపేట రూరల్ మండలం తోర్నాల, ఇర్కోడు, అర్బన్ మండలం చిన్నగుండవెల్లి, మల్యాల, చిన్నకోడూరు మండలం పెద్దకోడూరు గ్రామాల్లో శనివారం క్రికెట్ క్రీడాకారులకు 60 కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తోర్నాల గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ క్రీడల్లో రాణించే యువతకు రంగారావు ఫౌండేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. పేదలను, విద్యార్థులను, క్రీడాకారులను అదుకోవడంలో ఫౌండేషన్ అండగా ఉంటుందన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఫౌండేషన్ అనేక కార్యక్రమాలను చేపడుతుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. భవిష్యత్‌లో ఫౌండేషన్ అధ్వర్యంలో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో బిఅర్ఎస్ నాయకులు, ఫౌండేషన్ ప్రతినిధులు కొండ రాజ్‌కుమార్, సురేందర్‌గౌడ్, ఎజాజ్‌పటేల్, యూసుఫ్, చిన్నా, ఖదీర్, శ్రీనివాస్‌గౌడ్, వెంకట్, కిరణ్, జవన రమేష్, గిరి, రజింత్ మహేష్‌రెడ్డి, స్వామిగౌడ్, గోపాల్, దుర్గ ప్రసాద్, దేవేందర్‌రెడ్డి, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలి



విలేకరులతో మాట్లాడుతున్న దృశ్యం

**మిరుదొడ్డి, మార్చి 25, ప్రభాతవార్త :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత 8 యేండ్లుగా దేశంలో అమలు చేస్తున్న కార్పోరేట్ మతోన్మాద అనుకూల విధానాలకు రైతు కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తక్షణమే విరమించుకోవాలని సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి అన్నారు.శనివారం మండల కేంద్రంలో జాతర నిర్వహించి ఛలో ఢిల్లీ మాజ్దూర్ కిసాన్ సంఘర్షణ ర్యాలీ సిఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం అధ్వర్యంలో నిర్వహించే ర్యాలీకి రైతులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కరపత్రాన్ని అవిష్కరించారు.ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ నితా వ్యవసర వస్తువులపై జీఎస్టీని వెంటనే తొలిగించాలన్నారు. గూడు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూంలు అందించాలన్నారు. నాయకులు అంజయ్య, పర్శరాములు, నాగరాజు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం

**మిరుదొడ్డి, మార్చి 25, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని మోతే సర్పంచ్ కాలేరు శ్రీనివాస్ అన్నారు. శనివారం అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని మోతేలో నూతనంగా నిర్మించ తలపెట్టిన రూ.10 లక్షల విలువైన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బిఅర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సిఎం కెసిఅర్ నాయకత్వంలో గ్రామాలు అభివృద్ధి బాటలో నడుస్తున్నాయన్నారు. కార్యక్రమంలో బిఅర్ఎస్ నాయకులు లింగం, రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని సన్మానించిన సెర్ఫ్ ఉద్యోగులు



మదన్‌రెడ్డిని సన్మానిస్తున్న సెర్ఫ్ ఉద్యోగులు

హత్నూర మార్చి 25ప్రభాతవార్త:
హత్నూర మండలం సెర్ప్ ఉద్యోగులు శనివారం స్థానిక శాసనసభ్యులు సి.హెచ్.మదన్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు.హత్నూరలో జరిగిన కార్యక్రమంలో మండలం ఎపిఎం దేవేందర్ అధ్వర్యంలో సిబ్బంది ఎమ్మెల్యేకు పూలగుచ్చం అందజేసి, శాలువాతో సన్మానించారు.సెర్ప్ ఉద్యోగులకు పేస్కేల్ వర్తింపజేస్తూ రాష్ట్రప్రభుత్వం జివో నెంబర్ 11ను, జారీ చేయడంపట్ల హత్నూర మండలం సెర్ప్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ ఇక ముందు కూడ తమవంతు సహకారం అందించాలని వారు ఈసందర్భంగా ఎమ్మెల్యేమదన్‌రెడ్డిని కోరారు.కార్యాక్రమంలో సిసిలు మహేష్, కిష్టయ్య,సావిత్రి,కల్పన,నాగరాని, పద్మవేని తదితరులు పాల్గొన్నారు.



సిసిరోడ్డు పనులు ప్రారంభించి మాట్లాడుతున్న ఎంపిపి లకావత్ మానససుభాష్

## క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత స్థాయికి ఎదగాలి

### ఎంపీపీ లకావత్ మానససుభాష్

హుస్నాబాద్,మార్చి25,ప్రభాతవార్త :
విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని హుస్నాబాద్ ఎంపిపి లకావత్ మానససుభాష్ అన్నారు.శనివారం రోజున మండలంలోని కూచనపల్లి కూచనపల్లి ప్రథమిక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయులురాలు బోజు పద్మ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపిపి హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఆట,పాటలు, నృత్యాలతో అందరిని అలరించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపిపి మానససుభాష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొవాలన్నారు.వార్షికోత్సవం సందర్భంగా గ్రామానికి చెందిన తాళ్ళపల్లి వెంకటేశ్వర్లు పాఠశాలకు నీటి శుద్దీకరణ యంత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేసిరెడ్డి రాంచంద్రారెడ్డి,ఎంపిటిసి బాణాల జయలక్ష్మి,ఎంఈవో దేశిరెడ్డి, స్కూల్ కాంప్లేక్ హెచ్ఎం బండారు మనీల, హెడ్ మాష్టర్లు రాజ్ బహదూర్, సిహెచ్ మహేష్,వాసుదేవరెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతిరెడ్డి ,శ్రీలత,వెంకన్నతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మీర్జాపూర్ గ్రామంలో శనివారం రోజు ఎంపిపి లకావత్ మానససుభాష్ గ్రామ సర్పంచ్ తరాల లత మహేందర్‌తో కలసి సిసిరోడ్డు నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా కాంట్రాక్టర్‌తో మాట్లాడుతూ ప్రారంభించిన పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు.

## అనారోగ్యంతో జోగయ్య మృతి

చేరా్యల/బెజ్జంకి, మార్చి 25, ప్రభాతవార్త :
చేర్యాల పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు చింతల పర్శరాములు, జర్నలిస్టులు అశోక్, గణేష్ తండ్రి చింతల జోగయ్య అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఫోన్‌లో బాదిత కుటుంబీకులను ఫోన్‌లో పరామర్శించారు. పలువురు రాజకీయ నాయకులు, జర్నలిస్టులు చేర్యాల పట్టణంలోని సుందరయ్యనగర్‌లో వారి నివాసం వద్ద జోగయ్య పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళుర్పించారు. అనంతరం అయన మృతిపట్ల సంతాపం ప్రకటించారు.

**బాధితకుటుంబానికి పరామర్శించిన రెడ్డి జెఎసి**

బెజ్జంకి మండల పరిధిలోని వీరాపూర్ గ్రామానికి చెందిన మిట్టపల్లి నాగిరెడ్డి ఇటీవల మృతి చెందగా శనివారం బాధిత కుటుంబీకులను జిల్లా రెడ్డి జెఎసి నాయకులు పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో రెడ్డి జెఎసి సంఘం జిల్లా నాయకులు ఐలేని మల్లికార్జున్‌రెడ్డి, శశికళారెడ్డి, మారెడ్డి రామలింగారెడ్డి, లక్ష్మారెడ్డి, పద్మరెడ్డి, ముక్కిస తిరుపతిరెడ్డి, మిట్టపల్లి చెన్నారెడ్డి, రాజమహేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వీరాపూర్ రెడ్డి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారునికి ఎల్ఓసి అందించిన ఎంపి



ఎల్ఓసిని అందిస్తున్న ఎంపి ప్రభాకర్‌రెడ్డి

మిరుదొడ్డి, మార్చి 25, ప్రభాతవార్త :
అనారోగ్యంతో హైదారాబాద్ నిమ్స్ అసుపత్రిలో చికిత్స పొందుతున్న బేగంపేట గ్రామానికి చెందిన జి.నితిన్ అత్యవసర నిమిత్తం సిఎం సహాయ నిధి నుంచి రూ. 2,50.000 ఎల్ఓసిని ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి మంజూరు చేయించి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య,దుబ్బాక అత్మక మిటీ చైర్మన్ భాస్కరచారి, నాయకులు మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



సిఐటియు నాయకురాలు కళావతి మాట్లాడుతున్న దృశ్యం

కొండపాక, మార్చి 25, ప్రభాతవార్త
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత 8 యేండ్లుగా దేశంలో అమలు చేస్తున్న కార్పోరేట్ మతోన్మాద అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని సిఐటియు జిలా ఉపాధ్యక్షురాలు, చేర్యాల మాజీ జడ్పీటిసి సభ్యురాలు దాసరి కళావతి డిమాండ్ చేశారు. శనివారం దుద్దెడకు జీపు జాత వచ్చిన సందర్భంగా ఆమె ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మజ్దూర్ కిసాన్ సంఘర్షన ర్యాలీని, ఏప్రిల్ 5న చలో డిల్లీ కార్యక్రమని విజయంతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్మిక హక్కులు, కార్మిక చట్టాల రక్షణ, నాలుగు లేబర్ కోడ్స్‌ల రద్దు, 2022 విద్యుత్ సవరణ బిల్లు ఉపసంహరించుకోవాలన్నారు.ఎన్ఆర్ఈజిఎస్ పథకానికి బడ్జెట్ కెటాయింపులు, పని దినాలను 200 రోజులకు పెంచి కనీస వేతనం రూ॥ 600 నిర్ణయించలని కోరారు. ధరల పెరుగుదలను నియంత్రించి, రైతులు పండించే ఉత్పత్తులకు కనీన మద్దతు ధర నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరింపజేసి ప్రభుత్వరంగ సంస్థలను కాపాడలని తెలిపారు. జీపు జాత కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గోపాలస్వామి, నాయకులు కనకచారి, అమ్ముల బాల్‌నర్సయ్య, మామిడాల కనకయ్య, ప్రబాకర్, కొమ్ము నర్సింలు, శ్రీనివాస్, కొమురయ్య, లచ్చవ్వ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

కొండపాక, మార్చి 25, ప్రభాతవార్త
తిమ్మారెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బ్రహ్మం తండ్రి అంజయ్య గత మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర డెలిగెట్ సభ్యులు మాదాడి జశ్వంత్‌రెడ్డి శనివారం మృతుని కుటుంబ సభ్యులను పరమర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. అంజయ్య అకాల మరణం బాధకరమన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము విజయ్ కుమార్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బాలక్రిష్ణరెడ్డి, నాయకులు వెంకట్, రవీందర్, బాస్కర్, కృష్ణరెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈదులపల్లిలో సిసి రోడ్డు పనులకు శ్రీకారం

**ఝరాసంగం, మార్చి 25, ప్రభాతవార్త:** మండలంలోని ఈదులపల్లి గ్రామంలో సిసి రోడ్డు పనుల నిర్మాణానికి గ్రామ సర్పంచ్ బస్వరాజ్ పాటిల్ శనివారం భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సిసి రోడ్డు నిర్మాణంతో ప్రజలకు సౌకర్యం కల్గుతుందని సర్పంచ్ పేర్కొన్నారు. తమ వాడలో సిసి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టడంతో వాడ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎంపిటిసి సభ్యులు శంకర్ పాటిల్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రాచయ్య స్వామి, కార్యదర్శి అశోక్‌కుమార్, నాయకులు నగేష్ పాటిల్, పండరి తదితరులు పాల్గొన్నారు.

### ఏప్రిల్ 1న బ్లాక్ చెయిన్‌కు ప్రీక్వెల్‌గా మిట్ అప్

నెక్స్ట్ జనరేషన్ లీడింగ్ బ్లాక్ చెయిన్ ప్లాట్‌ఫామ్‌గా ప్రపంచవ్యాప్తంగా పోకడాట్ పేరుతెచ్చుకుంది. భారతదేశంలో తన కార్యకలాపాలను మరింతగా విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందించుకున్న పోకడాట్ నేడు హైదరాబాద్‌లో తన ఆరవ, చివరి ఆధ్యాయాన్ని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ మధ్యకాలంలో వెబ్3, బ్లాక్ చెయిన్ పర్యావరణ వ్యవస్థపై ప్రత్యేక దృష్టిబాగా పెరిగింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో సమావేశం నిర్వహిస్తోంది. ఈ సమావేశంలో దెవలపర్లు, ఔత్సాహికులు, పారిశ్రామిక వేత్తలకు తాజా పోల్కాడోట్ వెబ్3 పర్యావరణ వ్యవస్థ గురించిన అభివృద్దినివిరించిచర్చిస్తారు.



విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేస్తున్న దృశ్యం

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

కొల్చారం, మార్చి25 ప్రభాతవార్త:
మండల పరిధిలోని కొంగోడ్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పదవ తరగతి విద్యార్థులకు ఖడ్గం యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్‌లను, స్టేషనరీ సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవాలని, కొత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాసి ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ సురేష్ చారి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏజాస్ సుల్తానా, ఉపాధ్యాయులు, యూత్ సభ్యులు చంటి, కుమార్, హాజీ, దస్తగిరి, రాజు, స్వామి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిసిరోడ్డు పనులకు భూమిపూజ



సిసిరోడ్డు పనులు ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

హుస్నాబాద్‌టౌన్,మార్చి25,ప్రభాతవార్త :
హుస్నాబాద్ పట్టణంలోని ఒకటవ వార్డు నేతాజీనగర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న శనివారం రోజున వార్డు కౌన్సిలర్ కొంకటి నళినిరవిలతో కలసి సిసిరోడ్డు నిర్మాణానికి భూమిపూజ నిర్వహించి రోడ్డు పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టియూఎఫ్ఐడిసి నిధుల నుండి మంజూరైన 20 లక్షలల వ్యయంతో ఈ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. నిర్వహిస్తున్న ఈ పనుల్లో కాంట్రాక్టర్ నాణ్యత పాటిస్తూ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి,మాజీ ఎంపిపి ఆకుల వెంకట్,కోఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్‌రెడ్డి,నాయకులు డాక్టర్ రవి,మున్సిపల్ కమిషనర్ సుంకె రాజమల్లయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా చిత్తారి రవి

హుస్నాబాద్‌రూరల్,మార్చి25,ప్రభాతవార్త:
బార్ అసోసియోషన్ నూతన అధ్యక్షునిగా సీనియర్ న్యాయవాది చిత్తారి రవిందర్ ఎన్నికైనట్లు హుస్నాబాద్ బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారి జూంలాల్‌నాయక్ తెలిపారు.శనివారం రోజున పట్టణ కేంద్రం లో నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షునిగా చిత్తారి రవిందర్, ఉపాధ్య క్షునిగా కన్నోజు రామకృష్ణ,జనరల్ సెక్రటరీగా బాకం సంపత్, జాయింట్ సెక్రటరీగా జేరిపోతుల రవిందర్,లైబ్రరీ సెక్రటరీగా శ్రీనివాస్, స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీగా కొంకట శ్రీనివాస్,మహిళా ప్రతినిధిగా శ్రీదేవి,సీనియర్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్‌గా వెంకటయ్య యాదవ్, జూని యర్ ఎగ్జిక్యూటీవ్‌గా దీకొండ ప్రవీణ్‌కుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

## మసిరెడ్డితండాను హుస్నాబాద్ మండలంలో కలపాలి



గ్రామ పంచాయతీ ఎదుట నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

అక్కన్నపేట,మార్చి25,ప్రభాతవార్త :
అక్కన్నపేట మండలంలోని ధర్మారం గ్రామ రెవెన్యూ విలేజ్‌లోని మసిరెడ్డితండా గ్రామాన్ని అక్కన్నపేట మండలం నుండి తొలగించి హుస్నాబాద్ మండలంలో విలీనం చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. శనివారం రోజున గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తండా నుండి మండల కేంద్రానికి వెల్లాలంటే 20కిలోమీటర్ల దూరం ఉండగా,కనీసం బస్సు సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నామన్నారు. వార్డు సభ్యులు మాలోతు మోహన్‌నాయక్, బార్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు జాటోతు రాజునాయక్, యూత్ అధ్యక్షుడు రమేష్,రవినాయక్, భీమ్లాల్, మహిపాల్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ అభివృద్ధికి ప్రజలు సహకరించాలి

### -హుస్నాబాద్ డిపో మేనేజరు వెంకటేశ్వర్లు

**అక్కన్నపేట,మార్చి25,ప్రభాతవార్త :** ప్రజలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేస్తూ ఆర్టీసీ అభివృద్ధికి సహకరించాలని హుస్నాబాద్ డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు అన్నారు.శనివారం రోజున ప్రజలవద్దకే ఆర్టీసీ కార్యక్రమంలో భాగంగా అక్కన్నపేట మండలంలోని పోతారం (జే)లో సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అర్హులైన వికలాంగులకు పిహెచ్‌సి పాసులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కరివేద ప్రమీల,రైతు కో ఆర్డినేటర్ రంగు యాదగిరి,ఎస్‌టిఐ నర్సయ్యతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

అక్కన్నపేట,మారి ్చ25,ప్రభాతవార్త :
మండలంలోని కపూర్‌నాయక్‌తండాకు చెందిన బాదావత్ సంపత్‌నాయక్ ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ మాజీ హౌజ్ ఫెడ్ చైర్మెన్,బిజెపి నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి శనివారం రోజున బొమ్మ ఫౌండేషన్ ద్వార వారి కుటుంబ సభ్యులకు 50కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి భూక్య సుధాకర్‌నాయక్,గిరిజన మోర్చ ప్రధాన కార్యదర్శి గుగులోతు రాజునాయక్,రమేష్‌నాయక్,సంతోష్‌నాయక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లికి ఘనంగా హారతులు

చిన్నకోడూరు, మార్చి 25, ప్రభాతవార్త :
చిన్నకోడూరు గంగపుత్ర సంఘం అధ్వర్యంలో గంగమ్మ తల్లికి 21వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గంగమ్మ తల్లికిగంగపు త్ర సంఘం మహిళలు ఘనంగా హారతులను సమర్పించారు. అనంతరం గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గంగమ్మ తల్లి హారతుల కార్యక్ర మంలో పాల్గొన్న సర్పంచ్ కాముని ఉమేష్‌చంద్ర, ఎంపిటిసి ఫోరం మండల అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీనివాస్, బిఅర్ఎస్ పార్టీ మండల అధ్య క్షులు కాముని శ్రీనివాస్, ఎంపిటిసి పానుగంటి శారద రమేష్‌లు మాట్లాడుతూ గంగమ్మ తల్లి అశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు గుడిసె లక్ష్మణ్, కనుగుల లక్ష్మయ్య, పంపరి కనకయ్య, వార్డు సభ్యులు గౌటె లక్ష్మణ్, మల్యాల మల్లేశం, పద్మ గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.



వెంకటకిష్టపూర్‌లో పంట నమోదును పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహారెడ్డి

## పంట నమోదును పరిశీలించిన జిల్లా అధికారి

**చౌటకూరు, మార్చి 25, ప్రభాతవార్త:** రైతులు సాగు చేస్తున్న పంటల నమోదును జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహారావు పరిశీలించారు. మండలంలోని వెంకటకిష్ణపూర్‌ను సందర్శించి రైతులు సాగు చేస్తున్న పంటలను పరిశీలించారు. గ్రామానికి చెందిన రైతులు బోడపట్ల లింగమయ్య, కన్సన్‌పల్లి విఠల్, చెన్నయ్య, చొక్కనగారి అంజిరెడ్డి, మల్లారెడ్డి తదితర రైతుల పొలాలను పరిశీలించారు. సేంద్రీయ ఎరువులతో రుస్తుంపేట లక్ష్మణ్ సాగు చేస్తున్న కూరగాయలను అధికారి పరిశీలించి పలు విషయాలను రైతును అడిగితెలుసుకున్నారు. చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతుకు అధికారి వివరించారు. కార్యక్రమంలో మండల హార్టికల్చర్ అధికారిచైతన్య, వ్యవసాయ విస్తీరణ అధికారి ప్రవీణ్, బి లక్ష్మయ్య, శ్రీహరి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పట్టాను అందుకున్న అంజిరెడ్డి



అంజిరెడ్డికి డాక్టరేట్ పట్టాను అందచేస్తున్న దృశ్యం

**రామచంద్రాపురం, మార్చి 25, ప్రభాతవార్త:** రామచంద్రాపురం పట్టణానికి చెందిన ఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్, బిజెపి రాష్ట్ర నాయకులు సంఘ సేవకర్త చిన్నమైల్ అంజిరెడ్డి డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. చెనై ఏషియ వేదిక్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డును శనివారం తమిళనాడులోని చెనైలో అంజిరెడ్డికి పట్టాను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ 2004లో ఎస్ఆర్ ట్రస్ట్ సంస్థను స్థాపించి సంగారెడ్డి జిల్లాలోని విద్యా, వైద్య, క్రీడలు, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిం చడం ప్రారంభించామన్నారు. పటాన్‌చెరువు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి సంవత్సరం వద్యను ఆర్జిస్తున్న 5వేల మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందిస్తూ వస్తున్నట్లు గుర్తు చేశారు. జిల్లాలోని ప్రతి ఇంటికి ఉచితంగా మినరల్ వాటర్ పంపిణి చేయనున్నామన్నారు. పటాన్‌చెరువులో మైత్రి క్లబ్ నిర్వహించే టౌర్నమెంట్‌లకు తమ వంతు సహకారం అందిస్తుండటాన్ని గుర్తించి ఏషియా దేవిక్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు తనకు అవార్డు అందచేయడం ఆనందంగా ఉందన్నారు. సమాజ సేవ చేస్తే మనసుకు శాంతి దక్కుతుందన్నారు.

## రేపు మండల సర్వసభ్య సమావేశం

**న్యాల్‌కల్, మార్చి 25, ప్రభాతవార్త:** ఈ నెల 27వ తారీఖున మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఓ వెంకట్‌రెడ్డి తెలిపారు. ఎంపిపి అధ్యక్షులు అంజమ్మ అధ్యక్షతన ఉదయం 11 గంటలకు నిర్వహించే సమావేశానికి మండల సభ్యులు హాజరుకావాలన్నారు. ఆయా శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించి పూర్తి వివరాలతో సమావేశానికి విధిగా హాజరుకావాలని ఎంపిడిఓ వెంకట్‌రెడ్డి సూచించారు.

## 10 పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

**-విద్యార్థులకు ఎంఈఓ అంజయ్య సూచన**



విద్యార్థులకు పరీక్షలపై సూచనలు చేస్తున్న ఎంఈఓ అంజయ్య

**సదాశివపేట, మార్చి 25, ప్రభాతవార్త:** ఏప్రిల్ 3వ తారీఖు నుంచి 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం అవుతున్నందున విద్యార్థులు నేర్పరితో, క్రమ శిక్షణతో పరీక్షలు రాసి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఎంఈఓ డి అంజయ్య సూచించారు.10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు ప్రత్యేక తరగతులు కొనసాగుతున్నాయని, విద్యార్థులు అందరు హాజరై క్రమ శిక్షణతో విద్యను అందుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గుండప్ప, సిఆర్‌పిలు రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**వెల్దుర్తి, మార్చి25 ప్రభాతవార్త:**
రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రతో కాంగ్రెస్ పార్టీకి వచ్చిన ఆధరణను చూసి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తట్టుకోలేక పోతుందని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, సేవాదళ్ మండల అధ్యక్షులు మహేష్‌రెడ్డి, నాయకులు మల్లేశం, కిష్టాగౌడ్‌లు అన్నారు. శనివారం మండల కేంద్రమైన వెల్దుర్తిలో రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడంపై విలేకరు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రాహుల్ గాంధీపై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని, ఇది ప్రజాస్వామ్యానికే తగదన్నారు. రాహుల్ గాంధీని పార్లమెంట్ నుండి బర్తరఫ్ చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రజాస్వామిక విలువలను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నంబూద్రి గుప్త, మైసయ్య, దుర్గాగౌడ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### స్టెమ్ కోర్సుల అభ్యసిస్తున్న బాలికలకు పీఅండ్‌జీ శిక్షా బెటియాన్ స్కాలర్‌షిప్

హరిత ఎకోలాజికల్ ప్రైవేట్ ఇండస్ట్రియల్ ఇనిస్టిట్యూట్ స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ మ్యాథమెటిక్స్)కోర్సులను అభ్యసిస్తున్న 29 మంది బాలికలకు ప్రోక్టర్ అండ్ గ్యాంబుల్ ఇండియా పీఅండ్‌జీ శిక్షణా బేటియా స్కాలర్‌షిప్‌లను ప్రదానం చేసింది. తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా పలోంచలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ఈ సందర్భంగా పీఅండ్‌జీ ఇండియా హైదరాబాద్ మాన్యుఫ్యాక్చరింగ్ సైట్ ప్లాంట్ హెడ్ శుభ్రాంగ్సు దత్తా మాట్లాడుతూ నేర్చుకోవడానికి ఎదగడానికి విజయం సాధించడానికి అభివృద్ధి చెందడానికి సమాన అవకాశాలు ప్రతి ఒక్కరికీ అందు బాటులో ఉండే సమ్మిళిత ప్రపంచాన్ని సృష్టించడమే పీఅండ్‌జీలో తమ అశయమన్నారు.



ఎంఆర్ఎఫ్ కార్మిక సంఘం ఎన్నికలను పురస్కరించుకుని మాట్లాడుతున్న ఎమ్మెల్యే జగ్గారెడ్డి దృశ్యం

## పులిగుర్తుకు ఓటేసి.. సమస్యలు పరిష్కరించుకోండి

**-గేట్ మీటింగ్‌లో సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి**

**సదాశివపేట, మార్చి 25, ప్రభాతవార్త:** సదాశివపేట పట్టణ శివారులోని ఎంఆర్ఎఫ్ కార్మిక సంఘం ఎన్నికల్లో కార్మికులు కేపీఎస్-బీకేఎస్ బలపర్చిన అభ్యర్థులను పులి గుర్తుకు ఓటేసి గెలిపించుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సంగాడ్డి శాసన సభ్యులు తూర్పు జయప్రకాశ్‌రెడ్డి (జగ్గారెడ్డి) సూచించారు. శనివారం ఎంఆర్ఎఫ్ కార్మిక సంఘం ఎన్నికలను పురస్కరించుకుని గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాట్లాడుతూ అగ్రిమెంట్ కుదుర్చుకునే తరుణంలో యూనియన్ నాయకులు పాల్గొనేలా చూసుకోవాలని కార్మికులకు సూచించారు. శాసన సభ్యుడిగా కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి సల్పడం తన బాధ్యతగా ఉంటుందన్నారు. కార్మికులకు రౌండ్ ద క్లాక్‌గా అందుబాటులో ఉంటానని హామి చేశారు. కర్మాగారాల నుంచి తాను ఏమి ఆశించనని, అందుకే యాజమాన్యాలకు శాసిస్తూ ఉంటానన్నారు. కార్యక్రమంలో కర్మాగారం కార్మికులు పాల్గొన్నారు.

## అదనపు గదులు.. సిసి రోడ్లకు ఎమ్మెల్యే శ్రీకారం



కంగ్టి జడ్పీహెచ్ఎస్‌లో అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**కంగ్టి, మార్చి 25, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కంగ్టి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి నారాయణఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి శనివారం భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. 92 లక్షల 66వేల రూపాయలతో అదనపు గదులు నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. పాఠశాలకు చేరుకున్న ఎమ్మెల్యేను విద్యార్థులు సాదరంగా ఆహ్వానించారు.

తడ్కల్‌లో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా 1 కోటి 38లక్షల రూపాయలతో నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూపాల్‌రెఉడ్డి శనివారం భూమిపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్ఆర్ఈజిఎస్‌లో 55 లక్షల రూపాయలతో సిసి రోడ్డు, 20లక్షల ఎస్‌డిఎఫ్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణాలకు ఎమ్మెల్యే శ్రీకారం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి అధ్యక్షులు సంగీత వెంకట్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్కే గంగారాం, నాయకులు రాజు పాటిల్, నాగన్న షెట్కార్, కాంట్రాక్టర్ హరిరావూరి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తడ్కలళ్ సర్పంచ్ గడ్డం మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## పోతుల కుటుంబాన్ని పరామర్శించిన రాకేష్ శెట్కార్



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ శెట్కార్ దృశ్యం

**మనూర్, మార్చి 25, ప్రభాతవార్త:** మండలంలోని పుల్‌కుర్తి గ్రామానికి చెందిన పోతుల వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ శెట్కార్ శనివారం పరామర్శించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పోతుల సంగారెడ్డి మాతృమూర్తి ఇటీవల తిరిగిరాని లోకాలకు చేరిపోయింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్‌శెట్కార్ పుల్‌కుర్తి గ్రామానికి చేరుకుని పోతుల మైపాల్‌రెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రానున్న శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. యూత్ కాంగ్రెస్ యువ నాయకులు సాగర్ శెట్కార్, మహాలింగ్ పాటిల్, సంగు పాటిల్, సంతోష్ పాటిల్, పెద్ద శంకరంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, నాయకులు ఖలేద్, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలు అభివృద్ధి సాధిస్తేనే దేశం అభివృద్ధి

**ఎమ్మెల్యే మదన్‌రెడ్డి**



అవార్డులు అందుకున్న సర్పంచ్‌లతో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**హత్నూర మార్చి 25ప్రభాతవార్త:**
దేశానికి గ్రామాలు పట్టుకొమ్మలని,గ్రామాలు అబివృద్ధిసాదిస్తేనే, దేశం అబివృద్ధి సాధిస్తుందని స్థానిక ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. శనివారం హత్నూరలోని రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో దీన్‌దయాల్ ఉపాధ్యాయ, పంచాయతీ వికాస్ పురస్కారాలను అయా గ్రామాల సర్పంచ్‌లకు అందజేశారు. హత్నూర మండలంలోని హత్నూర,మధుర,నావాబుపేట,నాగారం, కోనంపేట,కొత్తగూడెం, తుర్కలఖనాపూర్,పల్పనూర్,మధుర,చీక్‌మాద్దూర్,దౌల్తాబాద్,మల్కాపూర్ గ్రామాలకు జాతీయ పంచాయతీ ఆవార్డులను అందజేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రామాలలో పనులను ప్రజల ఆవసరాలకు అనుగుణంగా పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందని అన్నారు.మండలంలోని వివిద గ్రామాల షాదిముభారక్ లబ్దిదారులకు ఎమ్మెల్యే, చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో పాటు జీడీపీటిసి అంజనేయులు, ఎంపిపి నర్సింలు, ఎంపిడిఓ శారదాదేవి,తహసిల్దార్ పద్మావతి,మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.



చిరుధాన్యాలపై అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడి టీచర్లు

## చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

**పాపన్నపేట, మార్చి 25, ప్రభాతవార్త:** చిరుదాన్యాల ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం పొందే అవకాశాలు ఉన్నాయని అంగన్‌వాడి టీచర్లు అన్నారు. మండల కేంద్రమైన పాపన్నపేటలోని అంగన్‌వాడి కేంద్రాల్లో పోషణ్ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కిషోర బాలికలు, యువజన సంగాల సభ్యు లకు చిరాఉధాన్యాలతో పోషక ఆహారం లభిస్తుందని అంగన్‌వాడి టీచర్లు రాణి, లక్ష్మి, శ్రీదేవిలు అన్నారు. ఆకుకూరలతో శరీరానికి పోషకలు అందుతాయని, పలి తంగా ఆరోగ్యంగా జీవనం సాగించే అవకాశం దక్కుతుందన్నారు. భోజనం చేసే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలన్నారు. పరిశుభ్రతతోనే ఆరోగ్యం దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా కేంద్రంలో కిషోర బాలికలకు, యువజన సంఘాల బాధ్యులచే ప్రతిజ్ఞ చేయించారు.

## జోడో కార్యక్రమంలో మెదక్‌కు రెండవ స్థానం



యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిని సన్మానిస్తున్న మాణిక్‌రావు థాక్రే

**పాపన్నపేట, మార్చి 25, ప్రభాతవార్త:** అఖిల భారత యువజన కాంగ్రెస్ చేపట్టిన యూత్ జోడో-బూత్ జోడో కార్యక్రమం నిర్వహించడంలో మెదక్ నియోజకవర్గం రాష్ట్రంలోనే రెండవ స్థానంలో నిలవడంతో మెదక్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావ్ థాక్రేతో సన్మానం అందుకున్నారు. శనివారం హైద్రాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన యువజన కాంగ్రెస్ నేతలను సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా మెదక్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యం రమేశ్ గౌడ్‌ను మాణిక్‌రావు థాక్రే శాలువాలతో ఘనంగా సత్కరించారు. రానున్న శాసన సభ ఎన్నికల్లో మెదక్ నియోజకవర్గంపై కాంగ్రెస్ జండా ఎగరడం తధ్యమని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్‌గౌడ్ అన్నారు. కార్యక్రమంలో అఖిలభారత యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏ క్రిష్ణ, రాష్ట్ర అధ్యక్షులు శివసేనరెడ్డి, మెదక్ జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, ఎస్టీ సెల్ మెదక్ జిల్లా అధ్యక్షులు ప్రేమ్ రాథోడ్, చిన్న శంకరంపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ తదితరులు ఉన్నారు.

## రాబోయే ఐదు రోజుల్లో పన్ను బకాయిలు చెల్లించాలి

**-మున్సిపల్ కమిషనర్ రాజేంద్ర కుమార్**



పన్ను బకాయి వసూలు చేస్తున్న మున్సిపల్ కమిషనర్ రాజేంద్ర కుమార్

**పటాన్‌చెరు, మార్చి25 ప్రభాతవార్త:**
బొల్లారం పురపాలక సంఘంలో 2022-23 వార్షిక సంవత్సరానికి గాను పన్నుల వసూళ్ల ప్రక్రియను పరిశీలించిన కమీషనర్ రాజేంద్ర కుమార్. ఈ సందర్భంగా దీర్ఘకాలంగా పన్నులు చెల్లించని 12 పరిశ్రమల యాజమానులకు రెడ్ నోటీసులు జారీ చేశారు. అలాగే గణేష్ ఎంటర్‌ప్రైజెస్ యజమాని నుండి 8,27,316 రూపాయల పన్ను బకాయి వసూలు చేశారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని గృహ, వాణిజ్య సముదాయాల యజమానులు వచ్చే 5 రోజులు అనగా ఈ నెలాఖరులోగా పనులు చెల్లించి వడ్డీ భారం తగ్గించుకోవాలని, పురపాలక అభివృద్ధికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆర్‌వో శ్రీధర్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ వినోద్‌కుమార్, బిల్ కలెక్టర్ మహబూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరు, మార్చి25 ప్రభాతవార్త:**
ఆపత్కాలంలో మెరుగైన వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుటుందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం ఉదయం పటాన్‌చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 67 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 28 లక్షల 73 వేల రూపాయల విలువైన చెక్కులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మినీ ఇండియాగా పేరొందిన పటాన్‌చెరు నియోజ కవర్గంలో అత్యధిక శాతం పేద మధ్య తరగతి ప్రజలు జీవనం సాగిస్తున్నారని తెలిపారు. వైద్య చికిత్సల సమయంలో ఎల్ఓసీ ద్వారా ముందుగానే ఆదుకోవడంతో పాటు చికిత్స అనంతరం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థికంగా అండగా నిలుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, అమీన్‌పూర్ జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, గుమ్మడిదల జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, పటాన్‌చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు దశరథ్‌రెడ్డి, చంద్రారెడ్డి, వెంక టేష్‌గౌడ్, నాయికోటి రాజేష్, షేక్ హుస్సేన్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## మోడి నిరంకుశ పాలనకు చరమగీతం పాడుతారు

**-ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్**

**గజ్వేల్, మార్చి 25 (ప్రభాతవార్త):** అధికారం కోసమే బిజెపి నాయకుల ఆరాటం, పోరాటం తప్ప ప్రజల కోసం కాదని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ విమర్శించారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో వివిధ మండలాల పార్టీ అధ్యక్షులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేవలం బిజెపి పార్టీ రాజకీయ లబ్ధి కోసమే తప్ప ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాదని విమర్శించారు. ప్రతి విషయాన్ని రాద్ధాంతం చేస్తూ ప్రజలను గందరగోళ పరిచే ప్రయత్నం చేస్తున్నారని, అయినప్పటికీ ప్రజలు మాత్రం కెసిఆర్ నాయకత్వం బలపరుస్తున్నారన్నారు. టిఎస్‌పిఎస్‌సి ద్వారా ఇచ్చిన నోటిఫికేషన్, నియామక ప్రక్రియను అడ్డుకోవడం ద్వారా నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టే ప్రయత్నం బిజెపి చేస్తుందన్నారు. పేపర్ లీకేజీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటుచేసి నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషులు ఎవరైనా తేల్చాలని ప్రభుత్వం కోరితే ఆ కుట్రలో భాగస్వాములైన బిజెపి నేతలు నోటిఫికేషన్ రద్దు అయ్యి నిరుద్యోగులను ప్రభుత్వం మీదికి ఉసిగొలిపేలా కుట్ర చేస్తున్నారన్నారు. యువతలో భావోద్వేగాలను రెచ్చగొట్టి బిజెపి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తుందన్నారు. ప్రభుత్వం మాటకు కట్టుబడి అన్ని రంగాలలో ఆదర్శనీయమైన పథకాలు తీసుకువచ్చారన్నారు. తెలంగాణ యువకులు, నిరుద్యోగులు మాటలకే పరిమితమై స్వార్థ రాజకీయాల కోసం రెచ్చగొట్టే బిజెపి ఉచ్చులో పడకుండా కేవలం మీ ప్రతిభను ప్రదర్శించేలా శ్రద్ధగా ప్రిపేర్ అయ్యి మీ జీవితాలలో వెలుగులు నింపే ఉద్యోగాలను పొందాలని కోరారు. గజ్వేల్, కొండపాక, మర్కుక్ మండలాల అధ్యక్షుడు బెండె మధు, నూనె కుమార్‌యాదవ్, కరుణాకర్‌రెడ్డిపాల్గొన్నారు.



హద్నూర్ ఇఫ్తార్ విందులో టిపిసిసి నేత నరోత్తంను సన్మానిస్తున్న ముస్లిం నాయకుల దృశ్యం

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న నరోత్తం

**న్యాల్‌కల్, మార్చి 25, ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్ మాసంలో మహమ్మదీయులు జరుపుకునే ఇఫ్తార్ విందులో టిపిసిసి నేత వై నరోత్తం పాల్గొన్నారు. మండలంలోని హద్నూర్ గ్రామంలోని జామా మజీద్‌లో మండల మాజీ ఎంపిపి ఉపాధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మీర్ రజియోద్దిన్ మక్సూద్ అలీ ఆధ్వర్యంలో మహ్మద్ జాకీర్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో నరోత్తం పాల్గొని మహ్మదీయులకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు వై నరోత్తంను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు మహ్మద్ యూసూఫ్, వెంకట్‌రెడ్డి, నర్సారెడ్డి, వెంకట్, మహ్మద్ షరీఫ్, రాజు నాయక్, బాల్‌రాజన, సిహెచ్ మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్టీయూలో ప్రారంభమైన క్రీడా పోటీలు



జెఎన్టీయూలో క్రీడా పోటీలు కొనసాగుతున్న దృశ్యం

**పుల్కల్, మార్చి 25, ప్రభాతవార్త:** మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామంలోని జేఎన్టీయూలో యూనివర్సిటీ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. కళాశాలలో విద్యను అందుకుంటున్న విద్యార్థులకు అంతర్గత క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీ నర్సింహా తెలిపారు. విద్యార్థులకు ఫుట్‌బాల్, వాలీబాల్, క్రికెట్, టెన్ని కాయిట్, బ్యాడ్మింటనన, త్రోబాల్, ఖో-ఖో , అథ్లెటిక్స్ తదితర క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు వార్షికోత్సవం పర్వదినాన బహుమతులు అందచేయడం జరుగుతుందన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులతో పేదలకు మెరుగైన చికిత్స



సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** అనారోగ్యానికి గురైన పేదలు కార్పొరేట్ వైద్యం అందుకునేందుకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే కాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణానికి చెందిన 11 మంది బాధితులకు 4లక్షల 5 వేల రూపాయల చెక్కులను అం దచేశారు. ఈ సంరద్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు బిఆర్ఎస్ ప్రభుత్వం రౌండ్ ద క్లాక్‌గా అండగా ఉంటుందన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు.మాజీ మున్సిపల్ చైర్మన్ చందు, కోహీర్ మండల బిఆర్ఎస్ అధ్య క్షులు నర్సింలు యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ జైరాజ్, రంగ అరుణ కుమార్,నాయకులు ఇజ్రియల్ బాబి, సత్యం ముదిరాజ్, లక్ష్మీకాంత్, సంజు పాల్గొన్నారు.

## సైన్స్ మ్యూజియంను తిలకించిన విద్యార్థులు



విద్యార్థులకు సైన్స్ మ్యూజింయను చూయిస్తున్న ఎంఇఓ అంజయ్య

**సదాశివపేట, మార్చి 25, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని సైన్స్ మ్యూజియంను సదాశివపేట మండలంలోని నంది కంది గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సందర్శించారు. మండల వ్యవసాయ అధికారి డి అంజయ్య పాఠశాల విద్యార్థులను తీసుకుని మ్యూజియంకు చేరుకుని మ్యూజియంలోని గదులను, గదుల్లో ఏర్పాటు చేసిన పరికరాలపై అవగాహన కల్పించారు. సైన్స్ మ్యూజియంలో శిక్షణ పొందిన సిఆర్‌పిలు విద్యార్థులు పలు అంశాలపై వివరించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి విజయ్‌కుమార్, సిఆర్‌పిలు రాజేశ్వర్, సరస్వతి పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**వెల్దుర్తి, మార్చి25 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మాసాయిపేటలో ఈ నెల 26వ తేదీన జరిగే బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, మాసాయిపేట సర్పంచి మధుసూదన్‌రెడ్డిలు శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఆదివారం ఉదయం 10 గంటలకు మాసాయిపేటలో ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిలు హాజరు కానున్నారని తెలిపారు. ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా నెలకొన్న సమస్యలు, పరిష్కార మార్గాలపై చర్చించడం జరుగుతుంది, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. స్టేషన్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సిద్ధిరాములుగౌడ్,వేణుగోపాల్‌రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

### ఇంటర్నేషనల్ పేషెంట్స్ యూనియన్ ఆరంభం

యాక్సెసిబిలిటీ స్థోమత మరియు ఆరోగ్య సంరక్షణ నాణ్యతకు సంబంధించి భారతదేశం అంతటా రోగులు ఎదుర్కొటున్న సవాళ్లను పరిష్కరించడానికి ఇంటర్నేషనల్ పేషెంట్స్ యూనియన్ స్థాపించబడింది. రోగులను అగ్రశ్రేణి వైద్యులు విధాన నిర్ణేతలు రెగ్యులేటర్లు పరిశ్రమ నాయకులు మరియు ఇతరతోటి రోగులతో కలుపుతుంది. వారి అభిప్రా యాలను తెలియజేయడానికి విధాన రూపకల్పనకు సహ కరించడానికి మరియు వారి వ్యాధి పరిస్థితులను ఎలా మెరుగ్గా నిర్వహించాలో ఒకరి నుండి మరొకరు నేర్చుకునే వేదికను అందిస్తుంది. ఇంటర్నే షనల్ పేషెంట్స్ యూనియన్ స్థాపకుడు డాక్టర్ రాజేంద్ర ప్రతాప్ గుప్తా మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణ రంగం సేవచేయాల్సిన రోగులకు ఆరోగ్య సంరక్షణపై ఉపన్యాసంలో ఎటువంటి అభిప్రా యంలేదు.